# శ్రీకాళహస్తీశ్వరుని సేవలో చిత్తూరు జిల్లా కలెక్టర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** చిత్తూరు జిల్లా కలెక్టర్ షణ్‌మోహన్ సాగిలి కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానానికి విచ్చేశారు. వారికి ఆలయ డీఈఓ ఏకాంబరం స్వాగతం పలికి జ్ఞానప్రసూనాంబికా సమేత శ్రీకాళహస్తీశ్వరస్వామి వారి ప్రత్యేక దర్శనం చేయించారు. ఈ కార్యక్రమంలో డీఈఓ ఏకాంబరం, టెంపుల్ పిఆర్ఓ రవి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.




17వ వసంతంలోకి

నేటి దినపత్రిక

సూర్య

www.suryaa.com

చిత్తూరు | తిరుపతి

సోమవారం | 10 జూన్ 2024 | పేజీలు 8


# అవినీతిలో పాలెగాళ్లు






**తప్పు.. తప్పు మీద తప్పు.. చేయకూడని పనులు చేస్తూ తమను ఎవరు ఏమి చేయలేరనే ధీమా... ఆఖరికి పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని అవినీతి కూపంలోకి నెట్టేసింది. నిఘా ఉంచి వారి ఆటలు కట్టడి చేయాల్సిన దర్యాప్తు సంస్థలు మొద్దు నిద్ర నటించడంతో అవినీతిలోనే పాలేగాళ్లుగా అవతారం ఎత్తుతున్నారు. మేజర్‌న్యూస్ పరిశీలనలో ఎన్నో విషయాలు ఇలా వెలుగులోకి వచ్చాయి...**

- ఉన్నతాధికారులన్న నిఘా సంస్థలన్నా డోంట్ కేర్
- డాక్యుమెంట్ రైటర్ల మాటునా దళారీ అవతారాలు
- సర్వీస్ నుండి తొలగించిన కార్యాలయం వీడని కోదండ రామయ్య
- రూ.కోట్లకు పడగలెత్తి అన్ని వర్గాలను ప్రలోభాలకు
- అడిగినంత ఇస్తే ఏదైనా రిజిస్ట్రేషన్
- కనుమరుగవుతున్న దేవాలయ, గ్రామకంఠ విలువైన భూములు
- పెద్ద ఎత్తున ఫిర్యాదులు పోతున్నా రాష్ట్ర ఉన్నత దర్యాప్తు సంస్థల మొద్దు నిద్ర
- ఇది పాకాల సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి

**పాకాల, మేజర్‌న్యూస్:** జిల్లా ఉన్నత అధికారుల పర్యవేక్షణ లోపం కారణంగా మదనపల్లి జాయింట్ సబ్‌రిజిస్ట్రార్ స్టాంపుల శాఖలో యం.కోదండ రామయ్య అనే వ్యక్తి సీనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహణలో పలు అవినీతీ, అవకతవకలకు పాల్పడి నందుకు అప్పటి జిల్లా రిజిస్ట్రార్ విధులు నుంచి శాశ్వతంగా తొలిగించినట్లు తెలిసింది. అయితే సంబంధించిన జిల్లా ఉన్నత స్థాయి అధికారులు పర్యవేక్షణ లోపం కారణంగా పాకాల జాయింట్ సబ్ రిజిస్ట్రార్ స్టాంపుల శాఖలో ఈ కోదండ రామయ్య డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తూ పాకాల సబ్ రిజిస్ట్రార్ స్టాంపులు శాఖకు వివిద రకాల రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారిని వలలో వేసుకొని పాకాల సబ్‌రిజిస్ట్రార్ ఎం.ఎస్.లక్ష్మినారాయణ పేరును బాగా వాడుకుంటున్నాడు. నా సోదరుడు, అంతేకాదు గతంలో నేను చిత్తూరు జిల్లాలో పలు జాయింట్ సబ్ రిజిస్ట్రార్, స్టాంపులశాఖలో వివిధ హెూదలలో విధులు నిర్వహించానంటూ అందరినీ పరిచయం చేసుకుంటాడు. సబ్ రిజిస్ట్రార్ స్టాంపులశాఖపై నాకు అపార మైన అనుభవం కలదని నమ్మించి మొసంచేసి డాక్యుమెంట్లు గోల్‌మాల్ చేసి భారీగా డబ్బులు వసూళ్ళు చేస్తున్నాడని సర్వత్రా విమర్శలు వినిపిస్తున్నాయి. అయితే కోదండ రామయ్య మదనపల్లి జాయింట్ సబ్ రిజిస్ట్రార్, సీనియర్ అసిస్టెంట్‌గా (విధులు నిర్వహణలో ఉన్న సందర్భంలో పలు అవినీతి అక్రమాలు, అవకతవకలకు పాల్పడడం రుజువు కావడం చేత అప్పటి జిల్లా రిజిస్ట్రార్ విధులు నుంచి శాశ్వతంగా తొలగించిన విషయాన్ని మరచి) నేను పదవి రమణ పొందాను నాకు సబ్‌రిజిస్ట్రార్ స్టాంపులశాఖపై అపార అనుభవం ఉందని చెప్పి ఎలాంటి సమస్యలు ఉన్న డికెటి భూములు, సెటిల్‌మెంట్ భూములు, కానీ, గ్రామ కంఠాలు, ఇంటి కాళీస్థలాలు, ఇల్లులు సైతం నేను పక్కాగా రిజిస్టేషన్ చేసీ ఇస్తానని నమ్మబలికిస్తాడు. దీంతో సబ్ రిజిస్ట్రార్ పేరుతో భూమి వ్యాల్ వేషన్ బట్టి 50 నుంచి రూ.2లక్షలు వరకు ముక్కుపిండి వసూళ్ళు చేస్తున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు. పలు అవినీతి అక్రమాలకు, అవకతవకలకు పాల్పడిన యం.కోదండ రామయ్యను చిత్తూరు జిల్లాలో పలు అవినీతి అక్ర మాలకు పాల్పడి నందుకు ఏ జాయింట్ సబ్ రిజిస్ట్రార్ స్టాంపుల శాఖలోకి ఏ సబ్ రిజిస్ట్రార్‌లు కనీసం డ్యాక్ మెంట్ రైటర్‌గా పని చేసుకోవడానికి అనుమతి ఇవ్వకపోవడం పాకాల సబ్ రిజి స్ట్రార్ తద్వారా మామూళ్లు భారీగా వసూళ్ళు చేసి ఇవ్వడమే కాకుండా భూములు రిజిస్టేషన్ సలహాలు, సూచనలు ఇస్తా నని మోసం చేసి విధులు, విధానాలను, ప్రభుత్వ నిబంధన లను పక్కదారి పట్టిస్తున్నట్లు కార్యాలయ సిబ్బంది బహిరం గంగా చెప్పుతున్నారు. మచ్చుకు ఒకటి ఉదాహరణకు చెప్పా లంటే చిత్తూరు జిల్లా పూతలపట్టు మండలం తేనేపల్లి రెవెన్యూ లెక్కల ధాఖలలో ఉన్న 23 సర్వే నెంబరు 78 సెంట్లు గల విస్తీర్ణం భూమి 2024 మార్చి 5వతేది పాపి నాయనిపల్లి గ్రామానికి చెందిన నరసింహులు నాయుడుకి సమీప బంధువు అయిన వజ్జిరెడ్డిపల్లి పోస్టు పేటఅగ్రహారంకు చెందిన పైరు లేట్ అన్నస్వామి కుమారుడుకి ఉన్న పలుకుబడి

మిగతా 2లో

## శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొంతమంది అధికారులపై
# చట్టపరమైన చర్యలు!

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో కొంతమంది ఉద్యోగులు మొన్నటిదాకా ఏం చెబితే అదే జరిగింది. ఎలా చెబితే అలా జరిగేది. కాలం ఒకే విధంగా ఉండదు కాలం మారింది. రాష్ట్రంలో ప్రభుత్వ మారింది. శ్రీకాళహస్తిలో నాయకత్వం మారింది. కొత్త ప్రభుత్వం కొత్త జీఓతో నామినేటెడ్ పోస్టులను రద్దు చేసింది. ప్రభుత్వ జీవో రాక ముందే కొందరు రాజీనామా లేఖలు ఇచ్చేశారు. మరికొందరు ఒక్కొక్కరుగా ఇస్తున్నారు. కొంతమంది మాత్రం ససేమిరా అంటున్నారు. ఇవన్నీ కాకపోయినా పదవి నుంచి తప్పుకోవడానికి అసలు సిసలైన కారణం మరొకటి వెలుగులోకి వచ్చింది. దేవస్థానం హుండీల్లో వచ్చిన ఆదాయంతో అభివృద్ధి పేరుతో ఆలయాలను బాగుచేసే సాకుతో స్వాహా కార్యక్రమాలకు ఎప్పుడో తెర లేపారు. ఇందుకోసం ఈఓలు, ఇంజనీరింగ్ అధికారులు కూడా శాయశక్తుల సహాయ పడ్డారు, ఇంకా పడుతున్నారు. తమ ఉద్యోగాలను కూడా ఫణంగా పెట్టి మెప్పుకోసం పాకులాడుతున్నారు. నిబంధనలను అడుపెట్టుకొని టెండర్లు, అంచనాలు లేకుండా, అవసరం లేకపోయినా పనులు చేయిస్తున్నారు. ఈ పనుల కోసం ఆయనే పెట్టుబడి పెడుతున్నారు. బినామీ పేర్లతో పనులు జరిపిస్తున్నారు. ఎన్ని విమర్శలు ఆరోపణలు చేసినా సిమెంటు రాళ్లతో నిర్మాణం చేయడం, స్టీల్ గ్రిల్స్‌అమర్చడం, మాస్టర్ ప్లాన్ స్థలంలో ప్రహరి గోడ నిర్మించడం, తాత్కాలిక షెడ్లు వేయడం, తిరుమంజనం గోపురం మెట్లకు పలకలు వేయడం ఇటువంటి అనర్థాలన్నీ జరిగిపోయాయి. కొన్ని ఆలయాల జీర్ణోద్ధరణ పనులు



మిగతా 2లో

# టీటీడీ వ్యవస్థను ధర్మారెడ్డి భ్రష్టుపట్టించారు

## శ్రీవారిని దర్శించుకున్న సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ

**తిరుమల, మేజర్‌న్యూస్:** టీటీడీవ్యవస్థను ధర్మారెడ్డి భ్రష్టు పట్టించారని సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ అన్నారు. ఆదివారం వేంకటేశ్వరస్వామి వారిని సూళ్లూరుపేట ఎమ్మెల్యే విజయశ్రీ, మాజీ ఎమ్మెల్యే సుబ్రమణ్యంలు దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం వీఐపీ విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. దర్శన అనంతరం మాజీ ఎమ్మెల్యే సుబ్రమణ్యం మీడియాతో మాట్లాడుతూ ధర్మారెడ్డి లాంటి నిరంకుశ అధికారిని నేను ఎక్కడ చూడలేదని విమర్శలు చేశారు. త్వరలోనే ఆయన వెళ్లడమో మేము పంపడమో జరుగుతుందన్నారు. అధికారి అనే వ్యక్తి ప్రజాప్రతినిధులకు గౌరవం ఇవ్వాలని తెలియజేశారు. తప్పుడు నిర్ణయం తీసుకొని అందరిని ఇబ్బంది పెట్టారని ఆరోపించారు. టీటీడీ వ్యవస్థను ధర్మారెడ్డి భ్రష్టు పట్టించారని దేవుడు శిక్ష విధించిన ఆయన తీరు మారలేదన్నారు. అనంతరం ఎమ్మెల్యే విజయ శ్రీ మాట్లాడుతూ డాక్టర్‌గా సేవలందిస్తున్న నాకు చంద్రబాబు ఎమ్మెల్యే టికెట్ ఇచ్చారని తెలిపిన ఆమె సూళ్లూరుపేట నియోజకవర్గ ప్రజలు ఆదరించి, ఓట్లు వేసి నన్ను గెలిపించారన్నారు. అభివృద్ధి చేస్తూ ప్రజా సేవకు అంకితం అవుతామన్నారు.



# అవినీతిలో పాలేగాళ్లు

(మొదటిపేజీ తరువాయి)

శ్రీ నరసింహులుస్వామి వారి పురాతనమైన భూమికి పట్టాదారుని పాసుపుస్తకం చేసుకున్నాడు. దీనిని ఆధారంగా శ్రీ నరసింహులు స్వామి వారికి చెందిన పూరాతన కాలం నుంచి ఉన్న భూమిని డాక్యుమెంట్ రైటర్ యం.కోదండ రామయ్య సుమారు 2 లక్షలు రూపాయలు తీసుకొని అదే పాపినాయనిపల్లి కి చెందిన లేట్ చిన్నబ్బ నాయుడు కుమారుడు నరసింహులునాయుడు పేరుమీద 2024 మార్చి 5వతేది పాకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు లో రిజిస్ట్రేషన్ చేసినట్లు బాధితులు పాపినాయనిపల్లి కి చెందిన పి.నరసింహులు, టి.రామయ్య,పెద్ద మల్లయ్యలు మేజర్‌న్యూస్‌కు వెల్లడించారు. అలాగే ప్రభుత్వ రిజిస్ట్రార్ స్టాంపులశాఖ నిబంధనలు మేరకు గ్రామ కంఠాలు, కాళీజాగాలు, ఇల్లులు వంటివి రిజిస్ట్రేషన్ చేయాలంటే తప్పని సరిగా సంబంధిత వీఆర్ఓ లేదా గ్రామా పంచాయతీ కార్యదర్శి కానీ అనుభం ఉన్నట్లు ధృవీకరించి అనుభవ ధృవీకరణ పత్రం ఆధారంగా భూములు రిజిస్ట్రేషన్ చేయాల్సి ఉంది. అయితే యం.కోదండ రామయ్యలో సర్వే నెంబర్లు మార్చడం, ఏకంగా వీఆర్ఓ, గ్రామ పంచాయితీ కార్యదర్శులకు సంబంధించిన నకిలీ సీల్లు, ధృవీకరణ పత్రాలతో రిజిస్ట్రేషన్లు చేసిఉన్నాడని నర సింహులు, టి.రామయ్య, పెద్ద మల్లయ్యలు ఆరోపించారు. ప్రతి రోజు 50 వేలు తక్కువ లేకుండా అక్రమంగా రైతులు నుంచి వసూళ్ళు చేస్తు న్నట్లు వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా కోదండ రామయ్య తిరుపతి ఒక ప్రవేటు హొటల్‌ను ఎంపిక చేసుకొని ఆ హొటల్ లోకి భూ సమస్యలు, ఉన్న రైతులు ను పిలిపించుకుంటూ పంచాయతీలు చేసి భారీగా ముడుపులు తీసుకొని మోసాలు చేస్తున్నట్లు కార్యాలయ సిబ్బంది చెప్పుతున్నారు. సబ్ రిజిస్ట్రార్ స్టాంపులశాఖలో రిజిస్ట్రేషన్‌కు అడిగినంత ఇవ్వకుంటే ఏదో ఒక క్వొరీ పెట్టి వెనిక్కి పంపడం గమనర్హం. యం.కోదండ రామయ్య ప్రభుత్వ సబ్ రిజిస్ట్రార్ స్టాంపులశాఖలో విధినిర్వహణలో ఆదాయా నికి మించిన ఆస్తులు అక్రమంగా సంపాదించ దానికి అలవాటు పడి డాక్యుమెంట్ రైటర్‌గా పనిచేస్తూ రూ.కోట్లు రూపాయలు విలువచేసే అక్రమ ఆస్తులు బినామీ పేర్లతో ఉన్నాయని కార్యాలయ సిబ్బంది చెప్పుతున్నారు. కావున ఎప్పటికైనా సంబంధిత జిల్లా ఉన్నత స్థాయి అధికారులు స్పందించి పర్య వేక్షించి 2023 జూన్ నుంచి 2024 ఏప్రిల్ 30 వతేది వరకు కోదండ రామయ్య డ్యాక్ మెంట్ రైటర్‌గా పాకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో చేసిన డ్యాక్ మెంట్లు పరిశీలించి,కోదండా రామయ్య,పేరుమీద అతని బినామీ పేర్లు మీద ఉన్న అక్రమ ఆస్తులపై సమగ్రమై న విచారణ జరిపి పాకాల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులో అక్రమా రిజిస్ట్రేషన్ అరికట్టి తగు చర్యలు తీసుకోవా లని పలువురు ప్రజలు కోరుతున్నారు.







# శ్రీకాళహస్తీశ్వరాలయంలో కొంతమంది అధికారులపై చట్టపరమైన చర్యలు!

(మొదటిపేజీ తరువాయి)

ఇంకా పూర్తి కాలేదు. కుంభాభిషేకాలు జరపాల్సి ఉంది. పనులు పూర్తయి కుంభాభిషేకాలు చేయడానికి మరి కొంత కాలం పడుతుంది. ఆ తర్వాత బిల్లులు చెల్లింపు జరుగుతుంది. అప్పటివరకు పదవిలో కొనసాగి బిల్లులను మంజూరు చేయించుకుని ఆలయాలకు సేవ చేసినట్లు కలరింగ్ ఇచ్చుకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ప్రజాప్రతినిధి ఊరుకున్నా ఆయన అనుచరులు లేదు మిత్రమా అనే విధంగా ఉన్నారు. అంతేగాకుండా దేవస్థానం ఇంజనీరింగ్ పనులపై పూర్తిస్థాయి విచారణ జరిపి సంబంధిత అధికారులపై చర్యలు తీసు కొనే విధంగా కొందరు నాయకులు ప్రయత్నాలు ప్రారంభించారు. వారి ప్రయత్నాలు ఎంతవరకు సఫలమవుతాయో, ఎంతమంది అధికారులు బలవుతారో, ఎంతమంది తప్పించు కుంటారో, ఎంత మందిని తప్పిస్తారో వేచిచూడాలి. గత ప్రభుత్వ హయాంలో అతిగా వ్యవహరించిన కొందరిపై అధికార పార్టీ వారు దాడులకు దిగుతారనే అనుమానాలు కూడా వ్యక్తం చేస్తున్నారు.

దేవస్థానంలో కొంతమంది అధికారులు ఇష్టానుసారంగా తప్పుడు పద్ధతుల ద్వారా లక్షల రూపా యలు స్వాహా చేసినట్లు చెప్తున్నారు. సర్ప దోష పూజలలో అనేక అక్రమాలు జరిగినట్టు గుర్తించారు. ఇంజనీరింగ్ సెక్షన్, అన్నదానం, ప్రసాదాలు తయారీ కేంద్రం, శానిటేషన్, చిన్న దేవాలయాలు పర్యవేక్షణలో అనేక లోపాలు ఉన్నట్టు తెలిసింది. ప్రధానంగా మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలలో అనేక తప్పుడు పద్ధతి ద్వారా లక్షల రూపాయల స్వాహా చేసినట్లు గుర్తించారు. వీరందరిపై శాఖా పరమైన విచారణ జరిపి చర్యలు తీసుకునేటట్లు తెలుస్తుంది. ఇష్టానుసారంగా కమిషన్లు దండుకొని ప్రతి సెక్షన్లో అనధికారికంగా వర్కర్స్‌ను నియమించు కోవడం జీతభత్యాలు ఇచ్చి కమిషన్లు దండుకొని దేవస్థానం ఆదాయానికి కొంతమంది అధికారులు పెద్ద మొత్తంలో గండి కొట్టారు. వారి వివరాలు కూడా సేకరించినట్లు తెలిపారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు శ్రీ కాళహస్తీశ్వర స్వామి దేవస్థానం పరిపాలనపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు.

## కూటమి నాయకుల సంబరాలు

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** భారత ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేయడం పట్ల ఆదివారం రాత్రి మండల కేంద్రమైన వెదురుకుప్పంలో సంబ రాలు జరుపుకున్నారు. భారత ప్రధానిగా నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారం చేయడంతో మండలంలోని తెలుగుదేశం, బిజెపి, జనసేన నాయకులు టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, గంటావారిపల్లి సాఫ్వేర్ ఇంజనీర్ బండి విష్ణువర్ధన్ రెడ్డి, గంటవారిపల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, బిజెపి నాయకుడు బోడిరెడ్డి హనుమంత రెడ్డి, తెలుగు దేశం పార్టీ యువ నాయకుడు ఢిల్లీ ప్రసాద్ రెడ్డి, జన సైనికులు పాల్గొన్నారు.



## తెదేపా, బీజేపీ సంబరాలు

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** దేశ ప్రధానమంత్రిగా మూడవ సారి నరేంద్ర మోడీ ఆదివారం సాయంత్రం ఢిల్లీలో ప్రమాణ స్వీకారం చేయగానే కార్వేటినగరం మండలంలో ఉన్న తెలుగు దేశం, బిజెపి, జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు .పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి పెట్టారు. ఈ సందర్భంగా నరేంద్ర మోడీ జిందాబాద్, చంద్రబాబునాయుడు జిందా బాద్, నరేంద్ర మోడీ నాయకత్వం వర్ధిల్లాలి అంటే నినాదాలు ఇచ్చారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు చెంగల్రా యాదవ్, బిజెపి మండల పార్టీ అధ్యక్షులు రామిశెట్టి రాజశేఖర్, యువరాజు రోహిత్ జనసేన నియోజకవర్గం బాధ్యులు యుగంధర్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి ప్రభుత్వా ఏరియా ఆసుపత్రిలో రోగుల రోదన

### - కరెంటు పోతే జనరేటర్ లేక రోగులు అవస్థలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో సుమారు రెండు రెండు గంటల క్రితం విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. కనీసం జనరేటర్ సౌకర్యం కూడా ఏర్పాటు చేయలేదు. అంధకారంలో దోమలతో రోగులు అల్లాడుతున్నారు. 20 రోజుల క్రితం ఇదే తరహా విద్యుత్ అంతరాయం ఏర్పడింది. ఆ సమయంలో కొందరు రోగులు జిల్లా కలెక్టర్, డీసీహెచ్ఎస్, ఆరోగ్యశాఖ కమిషనర్ కు ఫోన్ ద్వారా ఫిర్యాదు చేశారు. అయినా కూడా ఆస్పత్రి అధికారులు స్పందించలేదు. తరచూ పత్రికల్లో ఆసుపత్రిలో అలసత్వంపై విమర్శలు వ్యక్తం అవుతూనే ఉన్నాయి. అంతా నా ఇష్టారాజ్యం అనే తరహాలో పాలన సాగుతుంది. ప్రభుత్వం మారినా కూడా ఇక్కడ అధికారుల్లో నిర్లక్ష్యపు జాడ్యం వీడ లేదు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి స్పందిం చి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పర్మినెంట్ జనరేటర్ కల్పించి రోగుల కు అన్ని రకాల సౌకర్యాలు అందు బాటులో తేవాలని. శ్రీకాళహస్తి పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# టీటీడీ టెండర్లలో భారీ కుంభకోణం

### సిఐడీతో ఇంజనీరింగ్ ఫైల్స్‌ను స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టాలి - బీజేపీ డిమాండ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** టీటీడి ఇంజనీరింగ్ విభాగం సెంటర్లలో భారీ కుంభకోణం జరిగిందని, ఇందులో ప్రధాన పాత్ర పోషించిన టీటీడీ ఈఓ ప్రధాన గణాం కాధికారి చీఫ్ ఇంజనీర్, ఇంజినీరింగ్ టెక్నికల్ అడ్వైసర్‌లను సిఐడి అధికారులు ప్రాసిక్యూట్ చేయాలని బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి డిమాండ్ చేశారు. రివర్స్ టెండరింగ్ పేరుతో మూడు నామాల స్వామి కి పంగనామాలు పెట్టారని, ధర్మారెడ్డి, పాలక మండలి మెప్పుకోసం అర్హత లేని ప్రధాన గుణంకా అధికారి అత్త సొత్తు అల్లుడు దానం చేస్తున్నట్లు శ్రీవారి సొమ్మును ఇష్టానుసారం గా వారికి కావాల్సిన వాళ్ళకి ఆమోదు ముద్ర వేసి దోచుకుంటున్నారన్నారు. వెంటనే సిఐడి అధికారులు రంగంలోకి దిగి టీటీడీ ఇంజ నీరింగ్ ఫైల్స్‌ను స్వాధీనం చేసుకొని విచారణ ప్రారంభించాలని, టెండర్లపై ఉన్న త అధికారులకు లేఖలు రాస్తున్నామని, లేని పక్షంలో కంప్యూటర్‌ల నుంచి తొలగించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. 600 కోట్లతో నిర్మిస్తున్న గోవిందరాజుస్వామి సత్రాలను కమిషన్ల కోసం ఆగ మేఘాలపై కూల్చివేసి పునర్నిర్మాణం చేపడుతున్నారన్నా రు. గత వైసిపి ఐదేళ్ల పాలనలో టీటీడీ ధర్మకర్త మండలి ఇంజనీరింగ్ పనులు కోసం ఎన్ని కోట్లు మంజూరు చేశారోచెప్పాలని, ఎంత ఎక్సెస్ పర్సంటేజ్‌కి టెండర్లు ఆమో దించి కమిషన్లు దండుకున్నారో నిగ్గు తేల్చా లని డిమాండ్ చేశారు. స్విమ్స్ రెనిమేషన్, మేనేజ్ పేరుతో సుమారు 200కోట్లు కేటా యించిన పనులపై సిఐడి అధికారులు స్పందించి వాటిపై దృష్టి పెడితే నమ్మలేని నిజాలు భారీ కుంభకోణాలు అవినీతి విలువ లోకి వస్తాయన్నారు. అధిక శాతం కమిషన్ కోసం శ్రీవారి సొమ్మును కాంట్రాక్టర్లకు టెండర్లు కట్టబెట్టి దండుకుంటున్నారని, ఈ టెండర్లపై అధికారులు కీలక ఫైల్స్ స్వాధీనం చేసుకుని విచారణ చేపట్టేలా ఎన్డీఏ ప్రభు త్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. శ్రీవారు సొమ్మును కాపాడే బాధ్యత శ్రీవారి భక్తుడుగా తనకుందని స్పష్టం చేశారు.



## గురుదేవ్‌కు ఆంధ్రశ్రీ పురస్కార ప్రధానం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో కె.బి.జి.ప్యాలెస్ నందు సంఘ కార్య దర్శి గుత్తి త్యాగరాజు ఆధ్వర్యంలో సమావేశం నిర్వ హించారు. ఈ సమావేశానికి కోస్తా సమయం పత్రికా సంపాదకులు, యువజన సంఘం వ్యవ స్థాపక అధ్యక్షులు రాజమహేంద్రవరంకు చెందిన పడాల వీరభద్రరావు ముఖ్యఅతిథిగా హాజరయ్యా రు. తనదైన శైలిలో సామాజిక సేవలు అందిస్తున్న



కేబి గురుదేవ్‌కు ఆంధ్రశ్రీ పురస్కారంను ముఖ్యఅతిథిచే, పుర ప్రముఖుల చేతుల మీదుగా అల్లూరి సీతారామరాజు జ్ఞాపికను అందజేశారు. ఆంధ్రశ్రీ పురస్కారంను అల్లూరి సీతారామ రాజు జ్ఞాపికను పట్టణ, గ్రామీణ స్థాయిలలో సామాజిక సేవ కార్యక్రమాలపై ప్రత్యేక చొరవ చూపేందుకు సంస్థలు, సామాజిక కార్యకర్తలను చైతన్య పరిచే ఉద్దేశంతో ఈ పురస్కారం అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు. వక్తలు మాట్లాడుతూ అల్లూరి సీతారామరాజు చరిత్ర స్వాతంత్ర్య సంగ్రామంలో ఓ సువర్ణ అధ్యాయమని, పాఠ్యాంశాలలో దేశభక్తుల వీర గాథలను, నేటి తరానికి తెలియజేసేందుకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ చూపాలని విజ్ఞప్తి చేశారు. అల్లూరి సీతారామరాజు ఓ ప్రాంతానికి చెందిన వాడు కాదని, ఆయన జాతీయ సంపదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నాయుడు దయాకర్ రెడ్డి,నూతలపాటి జయ చంద్ర నాయుడు, దామోదర్ రెడ్డి, శ్రీనివాసులు నాయుడు, చంద్రారెడ్డి, యన్నం విజయ భాస్కర్, రవి రెడ్డి, ప్రసాద్, సిద్ధలయ్య, పురుషోత్తం, రమణయ్య, కుమారస్వామి, మధుసూదన్, రిపీ వర్ధన్, రామకృష్ణ, మునిబాబు, మహేష్, యువరాజ్ పాల్గొని, పురస్కార గ్రహీతలను ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ ప్రాంతానికి ఆంధ్రశ్రీ పురష్కారం దక్కడం ఆనందదాయకం అని అన్నారు. ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేసిన ప్రతి ఒక్కరికి గురుదేవ్ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీఆర్‌కు గురజాల ఘన నివాళి

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** 2024 సార్వత్రిక ఎన్నికలలో చిత్తూరు నియోజకవర్గ ఎమ్మెల్యే



గా గెలుపొందిన గురజాల జగన్ మోహన్ తొలి సారి తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ పర్య టన వెళ్లారు. ఇందులో భాగంగా ఆదివారం ఎన్టీఆర్ ఘాట్ వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవ స్థాపకుడు నందమూరి తారక రామారావు సమాధి వద్ద ఘన నివాళి సమర్పించారు. ఈ కార్యక్రమంలో గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావ్, చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గం టిడిపి పార్టీ పరిశీలకులు పల్లెంటి సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మూగబోయిన అక్షరాగ్రహంకు ఘన నివాళి

**చౌడేపల్లి, మేజర్‌న్యూస్:** ప్రముఖ దినపత్రిక ఈనాడు దినపత్రిక సంపాదకులు రామోజీరావు మరణ వార్తవిని చౌడేపల్లి ప్రెస్‌క్లబ్ ఆద్వర్యంలో ఘనంగా నివాళ్ళు అర్పించారు. స్థానిక బస్టాండ్ కూడలిలో రామోజీరావు చిత్రపటానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఆయన పత్రికా రంగంలో ఆయన చేసిన సేవలు కొనియాడారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని రెండు



నిమిషాలు మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ గౌరవాధ్యక్షులు ఇస్సారాము, ఉపాధ్యక్షులు కూరపర్తి శ్రీనివాసులు, పాత్రికేయులు రామారావు, శంకర, నాగరాజు, రమేష్, ఘణ, హరిప్రసాద్, లక్ష్మినారాయణ, లక్ష్మికుమార్ పాల్గొన్నారు.

## కబ్జాదారుల నుండి క్రైస్తవుల స్మశాన స్థలం కాపాడండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి భూ అక్రమణ దారుల నుండి క్రైస్తవుల స్మశాన స్థలమును విడిపించాలని శ్రీకాళహస్తి నియోజకవర్గ ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డికి క్రైస్తవ ఆత్మగౌరవ పరిరక్షణ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సైమన్ శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు. ఆయన ఆదివారం ఒక ప్రకటన విడుదల చేసి మాట్లాడారు. శ్రీకాళహస్తి నియోజక వర్గం లో సుమారు ఇరవై వేల మంది ఎస్సి. ఎస్టి బిసి. కమ్మ, కాపు, బ్రాహ్మణ, ఇతర కులాలకు సంబంధించి క్రైస్తవులున్నారు. వాళ్ళ అవసరాలకు అనుగుణంగా గత 18 సంవత్సరాలక్రితం నాటి పాలకులు, అధికారులు క్రైస్తవ పెద్దల విజ్ఞప్తి మేర బసవయ్య పాలెం సర్వే నంబర్. 12-24లో సుమారు 5 ఎకరములు కేటా యించగా ఆనాటినుండి అనేక సమాదులు చేయబడుతూ క్రైస్తవ సమాజం యొక్క స్వాదీనములో వుండేది. అయితే గత ప్రభుత్వం పెద్దల సహకారంతో కొంతమంది భూ కబ్జాదారులు 2023 మార్చి నెలలో సుమారు 1-ఎకరం స్థలాన్ని ఆక్రమించి గోడ కట్టి గేట్ పెట్టి తాళం వేసి క్రైస్తవ సమాజమును ఇబ్బంది పెట్టారు. ఆ విషయాన్ని అనేక సార్లు స్పందన కార్యక్రమం ద్వారా అధికారులకు గతంలో ఉన్న ఎమ్మెల్యే బియ్యపు మధు సూదన్ రెడ్డికి తెలయచేసుకున్న ఎలాంటి న్యాయం జరగకపోగా అధికారులు, పాలకుల అండదండలతో మరికొంతమంది కబ్జాదారులు మిగిలివున్న స్థలంలో కూడా కొంత స్థలాన్ని ఆక్రమించారు. మాకు జరిగిన అన్యాయాన్ని ఎన్నికల ముందు బొజ్జల వెంకట సుదీర్ రెడ్డికి విన్న వించగా నేను గెలిచిన వెంటనే మీ సమస్యలు, కమ్యూనిటీ హాల్‌తో సహా ఎవరి కైతే నిజంగా ఇండ్ల స్థలాలు లేవో వారికి ఇంటి స్థలాలు కూడా మంజూరు చేసి ఒక కాలని ఏర్పాటు చేస్తానని మాటిచ్చారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యేగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి గెలిచిన సందర్భంగా ఆయనను కలసి శుభాకాంక్షలు తెలియజేసి స్థలాల విషయాన్ని గుర్తు చేయడంతో ఇచ్చిన హామీని నెరవేర్చతానని క్రైస్తవ ఆత్మగౌరవ పరిరక్షణ కమిటీ సభ్యులకు మరోసారి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో భారత ప్రజాస్వామ్య క్రైస్తవ సంఘాల సమైక్య రాష్ట్ర కన్వీనర్ సైమన్ శ్రీనివాస్, క్రైస్తవ ఆత్మగౌరవ పరిరక్షణ కమిటీ అధ్యక్షులు చేమూరు రవికుమార్ రెడ్డి కార్యదర్శి, చంద్రశేఖర్, సభ్యులు, అశోక్ కోశాధికారి చంద్ర ఉన్నారు.

## అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటుకు సహకరించండి

### ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలమును కోరిన పడాల



**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా, సత్యవేడు నియోజకవర్గం, వరదయ్య పాలెంలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతారామరాజు నిలువెత్తు విగ్రహ ఏర్పాట్లకు సహకరించాలని సత్యవేడు నియో జకవర్గ శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం ను, జాతీయ అల్లూరి సీతారామరాజు యువ జన సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పడాల వీరభద్రరావు కోరారు. సత్యవేడు శాసన సభకు ఎన్నికైన కోనేటి ఆదిమూలంకు ఎన్డీఏ కూటమి సభ్యులు అభినందన సభను ఏర్పా టు చేసి అభినందనలు తెలిపారు. ఆదివారం వరదయ్యపాలెం కేబీజీ ప్యాలెస్ నందు యువ నాయకుడు పన్నెం నిర్మల్ కుమార్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పడాల వీరభద్రరావు మాట్లాడుతూ అంతర్జాతీయ నగరమైన వరదయ్యపాలెంలో 'విప్లవ వీరుడు' అల్లూరి సీతారామరాజు విగ్రహం ఏర్పాటుకు సంఘ కార్యదర్శి గుత్తి త్యాగ రాజు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో స్థలం పరిశీలన చేస్తామని, విగ్రహ ఏర్పాటుకు ప్రభుత్వం నుండి అనుమతులు కల్పించాలని కోనేటి ఆదిమూలంను కోరారు.

ఎమ్మెల్యేకు అల్లూరి సీతారామ రాజు జ్ఞాపికను అందజేశారు. శాలువాతో సత్కరించబోగా, మీరు పెద్దవారు నేనే మిమ్మల్ని సత్కరించాలి అంటూ సత్యవేడు శాసనసభ్యులు కోనేటి ఆదిమూలం పడాల వీరభద్రరావును ఘనంగా సత్కరించి, పెద్దల పట్ల తనకున్న గౌరవాన్ని చాటుకున్నారు. తప్పకుండా విగ్రహ ప్రతిష్టకు తన మద్దతు ఉంటుందని పడాల వీరభద్రరావుకు భరోసా ఇచ్చారు. ఈ అవకాశం కల్పించిన ఎన్డీఏ శ్రేణులకు, పన్నెం నిర్మల్ కుమార్‌కు, బిజెపి నాయకులు కె.బి.గురుదేవ్‌కు జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం కార్యదర్శి గుత్తి త్యాగరాజు ప్రత్యేక ధన్య వాదాలు తెలిపారు.

## విద్యారంగం బలోపేతానికి నూతన ప్రభుత్వం సహకరించాలి




**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ విద్యారంగ బలోపేతానికి నూతన విద్యాసంస్కరణలు అమలు చేయడం ద్వారా కొలువుదీరనున్న రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎస్‌టియు జిల్లా శాఖ ఏకగ్రీవం గా విజ్ఞప్తి చేసినట్లు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రమేష్ బాబు, జగన్నాధంలు తెలిపారు. ఎస్టియు భవన్‌లో ఆదివారం జిల్లా శాఖ ప్రధమ కార్యవర్గ సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా ఉపా ధ్యాయ మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి హాజరై మాట్లాడారు. విద్యా రంగంలో నూతన సంస్కరణలు చేపట్టాలన్నారు. తెలుగు రాష్ట్రంలో తెలుగు, ఆంగ్ల భాషల్లో బోధన సమాంతరంగా కొనసాగించాలన్నారు. ఉపాధ్యాయ వాణి ప్రధాన సంపాదకులు గాజుల నాగేశ్వరరావు మాట్లాడుతూ 117వ జీవోను వెంటనే రద్దుచేసి ప్రాథమిక, ప్రాథమి కోన్నత, ఉన్నత పాఠశాలలను కొనసాగించాలన్నారు. మెగా డీఎస్సీ నోటిఫికేషన్ వెంటనే విడుదల చేసి బదిలీలు, పదోన్నతులు చేపట్టాల న్నారు. గత డిఏ, పిఆర్‌సి బకాయిలు, పిఎఫ్, ఏపీజిఎల్ఐ బకాయిలు వెంటనే విడుదల చేయాలన్నారు. అనంతరం ఈనాడు సంస్థల వ్యవ స్థాపకులు రామోజీరావుకు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్ర మంలో ఎస్టియు నాయకులు జిల్లా ఇన్చార్జి ఆదినారాయణ రెడ్డి, ఆర్థిక కార్యదర్శి కటారి మోహన్ రెడ్డి, డివిజన్ కన్వీనర్లు వాసు, సుధాకర్ యాదవ్, మంచినీళ్ళ వెంకటరమణ, సురేష్, చెంచురత్నం, రాష్ట్ర కౌన్సిలర్లు రామాంజనేయులు, మిఠాయి వేణుగోపాల్, గురు ప్రసాద్, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి దేవేంద్ర పెరిమిడి, రాష్ట్ర మహిళా కార్యదర్శి రేణుకా దేవి, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు లక్ష్మయ్య, తొండు కృష్ణయ్య, శ్రీనివాసులు, గుమ్మడి మురళి, మురళి కృష్ణ, వేంక టేశ్వర రెడ్డి, శైలజ, రమాదేవి, సుజాత, గంగాదేవి, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కొత్త పాలకులైనా దళితుల సమస్యలను పరిష్కరించండి

**గంగవరం, మేజర్‌న్యూస్:** దళిత సమస్యల పరిష్కారం పట్ల పాలకవర్గాల ధ్రుష్టి లేని కారణంగానే దళితుల సమస్యలు కుప్పలు తెప్పలుగా పేరుకుని ఉన్నాయని, మెజారిటీ ప్రజల ఓట్ల ద్వారా ఎన్నుకోబడ్డ నూతన ప్రభుత్వమైనా ప్రత్యేక ధ్రుష్టి పెట్టి పరిష్క రించాలని కెవిపియస్ జిల్లా ప్రధాన కార్య దర్శి అన్నూరు ఈశ్వర్ కోరారు. ఆదివారం కెవిపియస్ గంగవరం మండల కమిటి సమావేశం ఆ సంఘం మండల కార్యదర్శి సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నిర్వహించారు. కెవిపిఎస్ మండల కమిటీ సమావేశాన్ని ఉద్దేశించి అన్నూరు ఈశ్వర్, గౌరవ అధ్య క్షులు ఓబుల్ రాజు మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా కొలవు తీరబోతున్న రాష్ట్ర ప్రభు త్వానికి శుభాకాంక్షలు, స్వాగతం తెలియ జేసారు. గత పాలకుల విధానాల కారణం గానే వారు ప్రజల ఆగ్రహానికి గురి కావలసి వచ్చిందన్నారు. అందరికి పెన్షన్‌లు పెంచు తూ వచ్చిన గత ప్రభుత్వం డప్పు వృత్తి కళకు సంబందించిన పెన్షన్‌ను మాత్రం పెంచలేదన్నారు. స్మశానంలో గుంతలు తీసే



వృత్తి దారులను, ఇప్పటికి వృత్తి దారులుగా గుర్తించలేదన్నారు. చర్మకారులకు ఇవ్వాల్సిన కిట్లు, వృత్తి కేంద్ర నిర్మాణం పట్ల ఎలాంటి చొరవచూపలేదని, అందుకే సామాజిక తరగతుల ఆగ్రహానికి గురికావలసి వచ్చింద న్నారు. కొత్తగా అధికారానికి రాబోతున్న నాయకులయినా ఈ సామాజిక అసమానత లను తొలగించి, దళిత వృత్తిదారుల సమస్య లను పరిష్కరించాలన్నారు. అలా జరగక పోతే ఎదురైతే పోరాటం తప్ప మరో మార్గం లేదన్నారు. ఐక్యత పోరాటం ద్వారా మన సమస్యలను పరిష్కరించుకునేందుకు సిద్ధం కావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశం లో కెవిపియస్ నాయకులు నాయకులు పాల్గొన్నారు.

## ప్రజాసమస్యలకు స్పందించిన కౌన్సిలర్

**కుప్పం, మేజర్‌న్యూస్:**

కుప్పం మునిసిపల్ పరిధిలోని డీకే పల్లి రైల్వే బ్రిడ్జి దగ్గర ఇటీవల కురిసిన వర్షాలకు బ్రిడ్జి దగ్గర నీళ్లు చేరుకోవడంతో వాహన చోటుకులు ప్రజలు చాలా ఇబ్బంది పడ్డారు వెంటనే జిమ్ దాము స్పందించి అధికారులతో సంప్రదించి అక్కడ నీటిని శుభ్రం చేయడం జరిగింది. ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# స్వర్ణాంధ్ర రథ సారథికి శుభాకాంక్షలు

## - టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్

**చిత్తూరు అర్బన్ మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రగా తీర్చిదిద్దడం తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కు మాత్రమే సాధ్యమని జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ తెలిపారు. ఆదివారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా బాధ్యతలు చేపట్టే కార్యక్రమంలో పాల్గొని, ఈనెల 12వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టనున్న నారా చంద్రబాబు నాయుడును, చిత్తూరు ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎంపీ దగ్గు మల్ల ప్రసాదరావును కలసి ముందస్తు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ సాధికార సమితి అధ్యక్షులు శ్రీధర్ యాదవ్, టిడిపి నాయకులు వరదరాజులు యాదవ్ పాల్గొన్నారు.



టీడీపీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు, చిత్తూరు ఎంపీ దగ్గు మళ్ల ప్రసాదరావుకుశుభాకాంక్షలు తెలియజేస్తున్న టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్ ఇతర టీడీపీ నాయకులు





## ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామికి స్వాగతం

### - కోలా ఆనంద్ కుమార్

శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్: భారత ప్రధానిగా నరేంద్ర మోదీ ప్రమాణం చేయు సందర్భంగా వారికి ఆశీస్సులు అందజేయడానికి విచ్చేస్తున్న ప్రముఖ ఆధ్యాత్మికవేత్త శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న జీయర్ స్వామికి ఢిల్లీ విమానాశ్రయంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి. శ్రీకాళహస్తి నియోజకవర్గ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ స్వాగతం పలికి స్వామి ఆశీస్సులు తీసుకోవడం జరిగింది. బిజెపి సీనియర్ నాయకులు, మాజీ ఉపరాష్ట్రపతి పెద్దలు ముప్పవరపు వెంకయ్య నాయుడుని ఢిల్లీలో వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.

# ఆచార్య జయశంకర్‌కు గౌరవ జీవిత సభ్యత్వం

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్ :** ఎస్వీయూ భౌతికశాస్త్ర విభాగ విశ్రాంతి చార్యులు ప్రొఫెసర్ సి.కె.జయశంకర్ థాయ్‌లాండ్ ఫిజిక్స్ అసోసియేషన్ ద్వారా ప్రతిష్టాత్మకమైన గౌరవ జీవిత సభ్యత్వం లభించింది. థాయిలాండ్ ఫిజిక్స్ అసోసియేషన్ ప్రతి సంవత్సరం సియామ్ ఫిజిక్స్ కాంగ్రెస్ ని నిర్వహించడం ఆనవాయితీ. ఇది థాయిలాండ్‌లో ఫిజిక్స్ పరిశోధనలో నాణ్యత, ప్రమాణాలను ప్రోత్సహించడానికి ఉద్దేశించిన వార్షిక అంతర్జాతీయ సమావేశం. ఈనెల 5 7 తేదీలలో థాయిలాండ్లో 19వ ఫిజిక్స్ కాంగ్రెస్ "ఫిజిక్స్ బియాండ్ బౌండరీస్" ఇంటర్ డిసిప్లినరీ ఇన్‌సైట్స్ ఫర్ ఎ మారుతున్న పదం" అనే అంశంపై జరిగింది. ఈ కాన్ఫరెన్స్ ముగింపు సెషన్‌లో తమ థాయ్‌లాండ్ ఫిజిక్స్ అసోసియేషన్ గౌరవ జీవిత సభ్యునిగా ప్రొఫెసర్ సి.కె.జయశంకర్‌ను స్వాగతించింది. సామాజిక అనువర్తనాల కోసం గ్లాస్ సైన్స్ అండ్ టెక్నాలజీ రంగంలో థాయిలాండ్ పరిశోధనా సమూహాలతో కలసి పనిచేస్తున్నందుకు, అంతర్జాతీయంగా ఫోటోనిక్స్‌లో అధిక నాణ్యత పరిశోధన కనబరుస్తున్నందుకు గౌరవ జీవిత సభ్యునిగా ఎంపిక చేసుకుంది. ఈ ఘనత సాధించిన మొదటి భారతీయ భౌతిక శాస్త్రవేత్త ఆచార్య జయశంకర్ కావడం గమనార్హం. థాయ్‌లాండ్ ఫిజిక్స్ అసోసియేషన్‌కు చెందిన ఆచార్య విసాను పెచరపా, కింగ్ మోంగ్‌కుట్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, లడ్క్రాబాంగ్, ఆచార్య జక్రాపాంగ్ కైవ్‌ఖావో, నఖోన్ ఫాతోమ్ రాజాభట్ విశ్వవిద్యాలయం, థాయిలాండ్ కలసి ఈ సభ్యత్వాన్ని అందించారు.



# పాశింకి చిల్లకూరు జడ్పీటీసీ అభినందనలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ కి చిల్లకూరు జడ్పీటీసీ మన్నెం శీనయ్య అభినందనలు తెలియజేశారు. గూడూరు నియోజకవర్గం ప్రజలు స్థానికుడికే పట్టం కట్టారని, ఎవరు ఎన్ని కల్లబొల్లి కబుర్లు చెప్పినా, ఎంతో మందిని ఎన్నో రకాలుగా బెదిరించినా, పెద్ద పెద్ద నాయకులు లేకపోయినా, గూడూరు నియోజకవర్గం లోని ప్రజలు అందరివాడు, స్థానికుడు, పిలిస్తే పలికే మా అన్న సునీల్ కుమార్ ని గెలిపించారాని, అందుకు నియోజకవర్గం లోని ప్రజలకు ధన్యవాదములు తెలియజేస్తున్నాను అన్నారు. అభివృద్ధి అంటే సునీల్ కుమార్ అన్న తోనే అని గూడూరు నియోజకవర్గం లోని ప్రజలు ఆయన వెంటనడవక పోయినా ఓటు అనే ఆయుధం తో సమాధానం చెప్పి సునీల్ కుమార్ గెలుపుకు కారణం అయిన ప్రతీ ఒక్కరినీ చేతులు జోడించి నమస్కారాలు తెలియజేశారు. చిల్లకూరు మండలం అభివృద్ధి చేయడం లో ఆయనకు తోడుగా ఉంటానని, గూడూరు నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఇటువంటి ఎమ్మెల్యే నే ఉండాలని తెలియజేసారు. ఆయన వెంట వరగలి ఎంపీటీసీ వెంకటయ్య, నాయకులు పాల్గొన్నారు.



# తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించాలి

- కొత్త ప్రభుత్వం కొలువుదీరిన వెంటనే 12వ పిఆర్సి ప్రకటించాలి
- ఉద్యోగుల దీర్ఘ కాలిక బకాయిలు విడుదల చేయాలి



**తిరుపతి సిటీ, మేజర్‌న్యూస్:** నూతన ప్రభుత్వం కొలువు దీరిన వెంటనే వారు ఇచ్చిన హామీ మేరకు తక్షణమే మెగా డీఎస్సీ ప్రకటించాలని, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల పోస్టులకు మంగళం పాడిన 117 జీఓను వెంటనే రద్దు చేయాలని ఆపస్ రాష్ట్ర అధ్యక్షులు శవన్న గారి బాలాజీ డిమాండ్ చేశారు. ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం తిరుపతి జిల్లా శాఖ అభ్యాస వర్గ సమావేశం స్థానిక బైరాగిపట్టెడ లోని వెంకట కృప నిలయం(సంఘ కార్యాలయం) సమావేశ మందిరంలో జరుగగా కార్యక్రమానికి విచ్చేసిన ముఖ్య అతిథి బాలాజీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేయబోతున్న వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.అలాగే నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే ఇచ్చిన హామీ మేరకు మెగా డి.యస్. సి నిర్వహించాలని పాఠశాలకు గొడ్డలి పెట్టులా పరిణమించిన 117 జీ.ఓ ను వెంటనే రద్దు చేసి తద్వారా ఏర్పడిన ఖాళీలను కూడా మెగా డీఎస్సీలో పొందుపరచాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం ఉద్యోగులకు ఇవ్వాల్సిన ఆర్థిక బకాయిలను కూడా విడుదల చేయాలని, ఏపి. జిఎల్ఐ , పిఎఫ్, ఈహెచ్‌ఎస్ పెండింగ్ బిల్లుల సమస్యలు కూడా ఎక్కడికక్కడ పేరుకున్నాయని, వాటిని త్వరగా పరిష్కరించి ఉపాధ్యాయుల పక్షపాత ప్రభుత్వంగా ఉద్యోగుల మన్ననలు పొందాలని అలాగే మహిళా ఉపాధ్యాయుల కోసం ఇచ్చిన శిశు సంరక్షణ సెలవుల వాడకం లో విధించిన నిబంధనలలో సవరణ చేయాలని, పాఠశాల పనివేళలను గత ప్రభుత్వం మార్చిన నేపథ్యంలో ఈ విద్యాసంవత్సరం నుంచి పని వేళలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.30 వరకు జరిగేలా మార్పులు చేయాలని కోరారు. రాష్ట్ర నాయకులు చక్రపాణి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులు నూతన ప్రభుత్వంపై చాలా నమ్మకంతో ఆశావహకంగా ఉన్నారని వారికి రావాల్సిన దీర్ఘకాలిక బకాయిలు కూడా వెంటనే విడుదల చేసి న్యాయం చేయాలని కోరారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు నాగరాజ, సాంబిరెడ్డి మాట్లాడుతూ కేజీబీవీలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఈ విద్యా సంవత్సరానికి రెన్యువల్ చేసి వారిని క్రమబద్ధీకరించాలని, 1998, 2008 డీఎస్సీ ద్వారా ఎంపిక అయి ఎంటిఎస్ ఉపాధ్యాయులుగా ఉద్యోగంలో చేరిన వారికి ఉద్యోగ భద్రత కల్పించి వారిని క్రమబద్ధీకరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో జిల్లా సహాధ్యక్షులు డాక్టర్. దేవరాజులు, రాష్ట్ర నాయకులు సుభాష్,దివాకర్, మహిళా నాయకులు లత, సౌజన్య, నాయకులు దాము,మనోహర్, సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

# వైకాపా మెజారిటీ బూత్‌లకు టీడీపీ తూట్లు...

## - పలువురి సర్పంచులను అభినందించిన ఎమ్మెల్యే థామస్

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గత 25 సంవత్సరాలుగా కాంగ్రెస్, వైసీపీకి మెజార్టీ తెచ్చి పెట్టే బూత్‌లకు టిడిపి తూట్లు పొడిచింది. దీంతో తెలుగుదేశం పార్టీకి ఓట్లు ప్రవాహం లాగా నిండిపోయింది. దీనికి నిదర్శనం వెదురుకుప్పం మండలంలోని పలువురు యువ సర్పంచులు వైసీపీని విడనాడి తెలుగుదేశం పార్టీ వైపు మొగ్గు చూపడమే అని గణాంకాలు చెబుతున్నాయి. మండలంలో 25 పంచాయతీలు, 13 ఎంపీటీసీ సెగ్మెంట్లు ఉన్నాయి. 2009 ఎన్నికల నుండి 2019 ఎన్నికల వరకు 42 పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక భాగం కాంగ్రెస్ మరియు వైసీపీ అభ్యర్థులకు మెజార్టీని సమకూర్చి పెట్టేవి. 2014, 2019 సార్వత్రిక ఎన్నికల్లో గంటా వారి పల్లి, నల్ల వెంగనపల్లి, కురివి కుప్పం, పాత గుంట, వెదురు కుప్పం, బ్రాహ్మణపల్లి, కొమరగుంట, పచ్చికాపలం, మాంబేడు, మారేపల్లి, పెరుమాళ్ళపల్లి, తిరుమలయ్య పల్లి, అగ్గి చేనుపల్లి, బొమ్మేపల్లి, ఆళ్ల మడుగు, పల్లాలు పంచాయతీల్లో ఎక్కువ శాతం వైసీపీకి ఓట్లు రాలాయి. 2024 సార్వత్రిక ఎన్నికల్లో పలు పంచాయతీల్లోని సర్పంచులను గంగాధర నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్ తన వైపు మళ్లించుకోవడంలో కృతకృతులయ్యారు. మొదటగా కురివి కుప్పం సర్పంచ్ అబ్బులు రెడ్డి, గంటవారిపల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి, సాఫ్ట్వేర్ ఇంజనీర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఇనాం కొత్తూర్ సర్పంచ్ భర్త మోహన్ రెడ్డి, మారేపల్లి సర్పంచ్ అంబురాజి తో పాటు మరి కొంతమందిని తెలుగుదేశం పార్టీ వైపు ఆకర్షితులయ్యే విధంగా థామస్ మలుచుకున్నారు. వారికి తానున్నానని ధైర్యం చేకూర్చడంతో మే 13 జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వారు టిడిపికి పట్టుదలతో పని చేయడంతో మండలంలోని రెండు మూడు పంచాయతీలు మినహా తక్కిన పంచాయతీల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు మెజార్టీని తెచ్చి పెట్టాయి. దీంతో థామస్ పలువురు సర్పంచులను అభినందించారు. మండలంలోని వైసీపీ బూత్‌లకు టిడిపి తూట్లు పొడవడంతో రానున్న స్థానిక ఎన్నికలు సైతం టిడిపి ముందంజలో ఉంటుందని మండల ప్రజలు రుస రుసలాడుతున్నారు. వెదురుకుప్పం మండలంలో మెజారిటీని సాధించడం పట్ల ఎమ్మెల్యే థామస్ ప్రమాణ స్వీకారం చేసిన తదుపరి పంచాయతీల్లో పర్యటించి పార్టీ విజయానికి కృషి చేసిన ప్రజలకు కార్యకర్తలకు, నాయకులకు అభినందనలు తెలియజేయునన్నారు. ఇదే ఊపును రానున్న, సర్పంచ్, ఎంపీటీసీ ఎన్నికల్లో చాటి చెప్పనున్నట్లు పలువురు సర్పంచులు తెలిపారు.



సర్పంచ్ శ్రీనాథరెడ్డిని అభినందిస్తున్న ఎమ్మెల్యే థామస్


అధికారులకు సూచనలు ఇస్తున్న ఈవో

## శ్రీకాళహస్తి ఆలయంలో దళారీ వ్యవస్థ రద్దు

### - ఈవో నాగేశ్వరరావు

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ఆలయానికి దర్శనార్థం వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులను తప్పుదోవ పట్టించి దర్శనాలు చేస్తూ వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేస్తున్నటువంటి దళారులను ఆపివేయవలసినదిగా సెక్యూరిటీ గార్డ్స్. హెూంగార్డ్స్. ఎస్పీఎఫ్ సిబ్బందికి ఆలయంలో సిబ్బందికి కంచి కడప దగ్గర నిర్వహిస్తున్న సిబ్బందికి. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి ఎస్వి నాగేశ్వరరావు ఆదేశించారు. దళారులు ఎవరైనా భక్తులను మోసం చేస్తే కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ఆదివారం దేవస్థానం అధికారులకు సలహాలు. సూచనలు ఇవ్వడం జరిగింది.

## ఉపాధ్యాయ ఖాళీలు భర్తీ చేయండి

### - ఎమ్మెల్యే పులివర్తి నానికి నోబుల్ టీచర్స్ అసోసియేషన్ విజ్ఞప్తి

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** గత వైసిపి ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన 117 జీవోను రద్దు చేసి, డీఎస్సీను నిర్వహించి ఉపాధ్యాయ ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని నోబుల్ పిక్చర్స్ అసోసియేషన్ నాయకులు విజ్ఞప్తి చేశారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో చంద్రగిరి ఎమ్మెల్యే గా విజయం సాధించిన పులివర్తి నానిని ఆదివారం ఆయన నివాసంలో నోబుల్ టీచర్స్ అసోసియే షన్ రాష్ట్ర నాయకులు యం. రెడ్డి రమేష్ బాబు, టి సురేష్ కుమార్, వి జయ ప్రకాష్ నాయు డు, భాస్కర్ నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఏర్పడుతున్న తెలుగుదేశం ప్రభుత్వంలో విద్యా వ్యవస్థలో మార్పులు తీసుకొచ్చి పూర్వవ వైభవం కల్పించాలని కోరారు. దీనిపై సాన్నికూలంగా స్పందించిన ఎమ్మెల్యే నాని మీ సమస్యలు పరిష్కరించే విధంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



## నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకారోత్సవంలో డాక్టర్ చంద్రప్ప

**శ్రీకాళహస్తి, మేజర్ న్యూస్:** భారత ప్రధాని నరేంద్ర మోదీ ప్రమాణ స్వీకార మహెూత్సవానికి ఆహ్వానం మేరకు ఢిల్లీలో బిజెపి నాయకులతో తిరుపతి పార్లమెంటు జిల్లా అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప హాజరయ్యారు.



## సుగుణమ్మకు అభినందనలు వెల్లువ

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** సార్వత్రిక ఎన్నికలలో ఎన్డీఏ కూటమి భారీ మెజారిటీతో విజయం సాధించింది. కోటమీ విజయానికి కృషిచేసిన తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి మన్నూరు సుగుణమ్మకు అభినందనలు వెల్లువెత్తాయి. ఈ మేరకు ఆదివారం కందటి సురేష్, జెడబ్ల్యూ విజయ్‌కుమార్ సుగుణమ్మను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచు అందించి అభినందనలు తెలిపారు. అలాగే 29వ వార్డు జుబేదా, ముఖ్య నాయకులు పుష్పగుచ్ఛం అందించి సుగుణమ్మకు శుభాకాంక్షలు తెలిపారు. అలాగే హిమత్ సుగుణమ్మకు పుష్పగుచ్ఛం అందించి ఘనం గా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎస్సీ విభాగం నాయకులు కుమారి మ్మ, వాలామని, ముఖ్య నాయకులతో కలిసి శుభాకాంక్షలు తెలిపారు.



## రాష్ట్రంలో ప్రజారంజక పాలన చేస్తాం

### - అమరావతిని పునః ప్రారంభిస్తాం - భూహక్కు చట్టాన్ని రద్దు చేస్తాం
### - చెత్త ప్రభుత్వం చేపట్టిన చెత్త పన్ను వసూళ్లను నిలుపుదల చేస్తాం
### - టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వెంకటీల సురేంద్ర కుమార్

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** టిడిపి జాతీయ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూన్ 12వ తేదీన రాష్ట్ర ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం ప్రజారంజక పాలన అందిస్తారని టీడీపీ రాష్ట్రా అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని స్థానిక జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో సురేంద్ర కుమార్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని స్వర్ణాంధ్ర ప్రదేశ్‌గా మార్చనున్నామని ఇందులో భాగంగానే అమరావతి అభివృద్ధి పనులను పున ప్రారంభించడం చేసి రాష్ట్ర రాజధానిగా చేసి ప్రజా రంజక పాలన చేపడతామని తెలిపారు. గత వైకాపా ప్రభుత్వం తీసుకువచ్చిన భూ హక్కు చట్టాన్ని రద్దు చేస్తామని, దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలోనూ విధించని చెత్త పన్నును విధించిన వైకాపా ప్రభుత్వం చెత్త ప్రభుత్వంగా ప్రజలు గుర్తించి సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కుతో చెంపపెట్టు వేశారని, 2021వ సంవత్సరం అక్టోబర్ నెల నుంచి ప్రతి సంవత్సరం 15 శాతం ఆస్తిపన్ను పించే విధంగా చట్టాన్ని చేసి ప్రతి ఇంటి నుంచి 30 రూపాయల నుంచి 150 రూపాయలు వరకు ప్రతి నెల వసూలు చేయడం జరిగిందన్నారు, స్వచ్ఛ్ ఆంధ్ర ప్రదేశ్ అంటూ వైకాపా సానుభూతిపరులకు ఆటోలను ముట్ట జెప్పి అరవై ఐదు వేల రూపాయల బడుగును చెల్లించే విధంగా పథకాన్ని ఏర్పాటు చేసి ప్రజల సొమ్మును కొల్లగొట్టారన్నారు.



## తిరుపతిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడం నా బాధ్యత

### - ఆరణి శివకుమార్‌కి చంద్రబాబు హామీ

**తిరుపతి ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** మెట్రో నగరాలకు దీటుగా తిరుపతిని నెంబర్ వన్‌గా తీర్చిదిద్దడం నా బాధ్యతని చంద్రబాబు హామీ ఇచ్చారని జనసేన నాయకులు ఆరణి శివకుమార్ తెలిపారు. ఆదివారం కేంద్ర మంత్రివర్గం ప్రమాణ స్వీకారం మహెూత్సవానికి తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు హాజరు కాగా తిరుపతి జనసేన నాయకులు ఆరణి శివకుమార్ చంద్రబాబు నాయుడు ను మర్యాదపూర్వకంగా కలి శారు. ఈ సందర్భంగా తిరుపతి అభివృద్ధిపై ఇరువురి మధ్య చర్చ జరిగింది. తిరుపతి అభివృద్ధి నా బాధ్యత...అక్కడ ఏమి జరుగుతోందో నాకు తెలుసంటూ చంద్ర బాబు నాయుడు శివ కుమార్‌తో అన్నారు. గంజాయి అమ్మకాలను అరికట్టడానికి మొదటి ప్రాధన్యత ఇస్తున్నట్లు చంద్రబాబు నాయుడు కి శివకుమార్ తెలిపారు. రాష్ట్ర కేబినెట్ ప్రమాణస్వీకారం తరువాత తిరుపతి అభివృద్ధిపై సమీక్ష నిర్వహించి ప్రజలందరికీ అభివృద్ధి చేసి చూపిస్తామని బాబు హామీ ఇచ్చారు.

**రామ్మోహన్ నాయుడుకి అభినందనలు....**

శ్రీకాకుళం ఎంపీగా గెలిచి కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేస్తున్న రామ్మోహన్ నాయుడుకు ఆరణి శివకుమార్ అభినందనలు తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం రామ్మోహన్ నాయుడును పుష్పగుచు అందించి మర్యాదపూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపారు.




## హేమచంద్ర రెడ్డి అక్రమాలపై న్యాయ విచారణ చేపట్టాలి

### - క్రిమినల్ కేసులు నమోదు చేసి పదవి నుంచి తొలగించాలి
### - తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనందగౌడ్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఏపీ ఉన్నత విద్యా మండలి చైర్మన్‌గా హేమచంద్ర రెడ్డి చేసిన అక్రమాలపై ఉన్నత స్థాయి కమిటీతో న్యాయ విచారణ చేపట్టి, ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాగల ఆనంద్ గౌడ్ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆదివారం ఎస్వీ యూనివర్సిటీలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలోని కొన్ని ప్రైవేటు ఇంజనీరింగ్ కళాశాలలో ప్రైవేటు యూనివర్సిటీలుగా మార్చి కొన్ని కోట్ల రూపాయలు అక్రమ మార్గంలో ఆయన దోచుకున్నారని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో లక్షల మంది ఎంసెట్ విద్యార్థులు పరీక్షలు రాస్తే పరీక్ష ఫలితాలను విడుదల చేయకుండా విద్యార్థులు పక్క రాష్ట్రంలో పోయి కళాశాలలో చేరే విధంగా పక్కా ప్రణాళిక తీసుకుని ప్రైవేటు కళాశాలల నుండి లక్షల రూపాయలు కమీషన్ రూపంలో దోపిడీ చేశారని విమర్శించారు. న్యాక్ పర్యటనల పేరుతో ఉన్నత విద్య మండలి వైస్ చైర్మన్ రామ్మోహన్ రావు స్టార్ హెూటల్‌లో బస చేసి విద్యా మండలి నిధులను విచ్చలవిడిగా ఖర్చు చేస్తూ ఆయన విలాసాలకు వాడుకుంటున్నారని మండిపడ్డారు. ఇంటర్ షిప్ పేరుతో డొల్ల కంపెనీలతో ఎంవోయు చేసుకొని కోట్ల రూపాయలు అవినీతికి పాల్పడ్డారన్నారు. ఉన్నత విద్య మండలి లో వైసీపీ కార్యకర్తలను ఉద్యోగులుగా నియమించుకోవడం సిగ్గుచేటు అన్నారు. రాష్ట్రంలో అనేకమంది ప్రొఫెసర్లను వేధింపులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. గత ఐదేళ్ల వైసీపీ పాలనలో వరకట్న వేధింపులు, గృహింస కేసులు, అవినీతి ఆరోపణలు ఎదుర్కొంటున్న వారిని తమకు అనుకూలంగా ఉన్నవారిని యూజీసీ నిబంధనకు విరుద్ధంగా విశ్వవిద్యాలయాల్లో ఉపకులపతులుగా ఏర్పాటు చేసుకున్నారని విమర్శించారు. వైసీపీ పాలనలో రాష్ట్రవ్యాప్తంగా ఈ ఐదేళ్లలో దాదాపు 150 కోట్ల మేరా అవినీతి అక్రమాలకు హేమచంద్ర రెడ్డి పాల్పడ్డారన్నారు. ఆయన అడుగులకు మడుగులు ఉత్తుతూ కొంతమంది అధికారులు వ్యవహరిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. హేమచంద్ర రెడ్డికి సహకరిస్తున్న అధికారులపై చట్టపరమైన విచారణ చేపట్టి వారిపై క్రిమినల్ కేసులను నమోదు చేయాలని ఉన్నత విద్యా మండలిని కోరారు.

## పుత్తూరు బీజేపీ కార్యాలయంలో సంబరాలు

**పుత్తూరు, మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ ఎన్డీఏ కూటమి మూడోసారి ప్రధానమంత్రి నరేంద్ర మోడీని ఏకగ్రీవంగా ఎన్నుకోవ డంతో నగిరి నియోజకవర్గ అసెంబ్లీ కన్వీనర్ స్థానిక పుత్తూరు నియో జకవర్గ ఆఫీసులో సంబరాలు నిర్వహించారు. ఈ సంబరాల్లో అసెంబ్లీ కన్వీనర్ కెఇన్ హరిబాబు మాట్లాడుతూ ప్రపంచ దేశాలు భారత దేశంపై ఎదురుచూస్తున్నట్టు నరేంద్ర మోడీ ఉన్నత స్థానాన్ని తీసుకె ళ్లారు అన్నారు. అదేవిధంగా ఆంధ్రప్రదేశ్లో జనసేన, తెలుగుదేశం, బిజెపి కూటమి ప్రభంజనం సృష్టించారన్నారు. అదేవిధంగా నగిరి ని యోజకవర్గంలో భాను ప్రకాష్ 45 వేల ఆరు ఓట్లు జిల్లాలోని భారీ మెజార్టీతో గెలుపొందారని, ఉమ్మడి ఎన్డీఏ కూటమిలో కన్నెగని ఎరు గని రీతిలో గాలిభానుప్రకాష్ తెలుగుదేశం జెండాను ఎగరవేశారు అన్నారు. జనసేన పవన్ కళ్యాణ్ ఏకధాటిగా ఆయన చెప్పిందే రాష్ట్ర రాజకీయాల్లో కనివిని ఎరుగని రీతిలో అతః పాతాళానికి వైఎస్ఆర్ సీపీని తొక్కేశారని తెలిపారు. రాష్ట్ర ఎన్డీఏ కూటమికి భారతదేశ కోట మికి ధన్యవాదాలు తెలుపుకుంటూ నగిరి నియోజకవర్గ కన్వీనర్ కేఎన్ హరిబాబు హర్షం వ్యక్తం చేశారు.


కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న బీజేపీ నాయకులు

## తిరుపతిలో సిరి అలా వెళ్లకే చిత్రం షూటింగ్ ప్రారంభం



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** షీలోక్ ఎంటర్‌టైన్ మెంట్స్ పతాకంపై షీలా లోక నాథన్ నిర్మాతగా రూపొందిస్తున్న " హే సిరి అలా వెళ్లకే వెబ్ సిరీస్ చిత్రన్ని తిరుపతిలో మానస సరోవర్ వద్ద తొలి షార్ట్ చేసి ఆదివారం ఘనంగా ప్రారంభించారు. ఈ వెబ్ సీరియస్ కు చిత్రానికి సంబంధించి వివరాలను రచయిత భరత్, దర్శకులు క్రిస్టోఫర్ తెలియజేశారు. వారు మాట్లాడుతూ ఈ చిత్రం తిరుపతి పరిసర ప్రాంతాలలో 32 రోజుల్లో జరుగుతుందని తెలిపారు. ఇది ఒక ప్రేమ కథ చిత్రం, ప్రేమ అనేది వయస్సుకు సంబంధించిందే కాదు, మనస్సుకు సంబంధించింది అనే విభిన్నమైన కథాంశంతో సాగుతుందన్నారు. ఇందులో హాస్యం, భావద్వేగాలతో కూడిన సన్నివేశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పెంచుతాయని తెలిపారు. ఇందులో హీరోగా సాయి, హీరోయిన్ గా షీలా లోకనాథన్‌తో పాటు ఇతర ముఖ్యపాత్రలో మోనికా రాజ్, కామెడిశాస్త్రి, వినుకొండ రవి, సుభాష్ చంద్రబోస్, గుర్రప్ప నాయుడు, భరణి కుమార్, బేబీ అభిజ్ఞ, శోధన నటిస్తున్నారన్నారు. రచన భరత్, జి9 ఫిలిం ఫ్యాక్టరీ చిత్ర నిర్మాణ సంస్థ సహాయ సహకారాలతో నిర్మిస్తున్నామని తెలియజేశారు.

## తిరుమలలో భక్తుడి అదృశ్యం



**తిరుమల, మేజర్‌న్యూస్:** జోగులమ్మ గద్వాల్ జిల్లా తెలంగాణ రాష్ట్రంకు చెందిన పిల్లి తిమ్మప్ప అనే వ్యక్తి తన కుటుంబ సభ్యులుతో కలిసి స్వామి దర్శనార్థం తిరుపతి చేరుకొని 30 వ తేదీ రోజు సాయంత్రం తిరుపతి చేరుకొని అంతా కలిసి తిరుమల చేరుకొని, ఫ్రీ దర్శనం కి వెళ్ళినారు, అక్కడ కంపార్ట్మెంట్ నందు వేచి ఉండి అక్కడ నుండి తేదీ 31 రాత్రి దర్శనం చేసుకున్నారు. గుడి ఎదురుగా ఉన్న అఖిలాండం వద్ద టెంకాయి కొట్టడానికిని అతను, అతని కొడుకు వెళ్లారు. అక్కడ రద్దీ ఎక్కువగా ఉండడం వలన అతనితో పాటు వచ్చిన తన కుమారుడు పిల్లి నవీన్, అనే అతను అతని దగ్గర నుండి తప్పిపోయినాడు. అక్కడే చుట్టు పక్కల వెతకగా ఎక్కడ కనిపించలేదు. తప్పిపోయిన పిల్లి నవీన్‌కు మతిస్థిమితం సరిగా లేదు. కావున సదురు వ్యక్తి ఆచూకీ తెలిసిన వారు తిరుమల వన్‌టౌన్ పోలీసు స్టేషన్‌కి తెలియజేయగలరు.

## జేఈఈలో నారాయణ విద్యార్థులు ప్రభంజనం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీలో ఆదివారం విడుదల చేసిన జెఇఇ -అడ్వాన్స్డ్ ఫలితాలలో నారాయణ విద్యార్థులు అత్యుత్తమ ర్యాంకులతో ప్రభంజనం సృష్టించారని డి.జి.యం. కొండలరావు తెలిపారు. జ్యోష్మిత ఈడబ్ల్యూస్పి డబ్ల్యూ క్యాటగిరీలో ఆల్ ఇండియా 1వ ర్యాంకుతో పాటు ఓపెన్ కేటగిరీలో వివేకానంద-324, పుష్కర్-886, శ్రీవివస్వత్-1008, దినేష్ ప్రసాద్-1366, జస్వంత్-1892, హితేష్- 2438, ప్రకాష్- 2617, మైత్రిశ్రీ- 3338, ఆదిత్య నివాస్- 6938, బాలాజీ-7151,



కిరణ్ కుమార్-7480, వెంకటేష్-8739, నాగశ్వేత- 8754, జ్ఞాన తేజవర్మ-9024 వంటి ఓపెన్ కేటగిరీ ర్యాంకులతో పాటు వివిధ కేటగిరీలలో 1, 42, 122, 174, 409, 435, 453, 601, 773, 905 వంటి ర్యాంకులతో దాదాపు 50 మందికి పైగా ఐఐటి సీట్లు, 100 మందికి పైగా నీట్, త్రిబుల్ ఐటీ లో సీట్లు సాధించే అవకాశం ఉందని తెలిపారు. ఈ సందర్భంగా ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను కోర్డిన్ శ్రీనివాసరావు, ప్రిన్సిపాల్ సురేష్, అధ్యాపకులు ఫణీంద్రచౌదరి, విజయకుమార్, శ్రీనివాసరావు, చిట్టిబాబు, దుర్గాప్రసాద్, ఎ.జి.యం. గోపీచంద్ అభినందించారు.

## ఘనంగా బొజ్జల రిషితారెడ్డి జన్మదినం వేడుకలు

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషితా రెడ్డి జన్మదినం సందర్భంగా శ్రీకాళహస్తి పట్టణం కార్యాలయంలో శ్రీకాళహస్తి పట్టణ అధ్యక్షులు విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొద్దుల వెంకట సుధీర్ రెడ్డి సతీమణి బొజ్జల రిషిత రెడ్డి జన్మదినం వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణం పలు ప్రాంతాల్లో కేక్ కటింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బొజ్జల బృందమ్మ పాల్గొని పలు ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాలు. కేక్ కటింగ్‌లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం నాయకులు. కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీజేపీ విజయోత్సవ సంబరాలు



**గూడూరు, మేజర్ న్యూస్:** భారతదేశ ప్రధానిగా నరేంద్ర మోడీ మూడవసారి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా గూడూరు పట్టణంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం సాయంత్రం టవర్ క్లాక్ వద్ద అర్బన్ మండల పార్టీ అధ్యక్షులు బాలకృష్ణ నాయుడు, యువ నాయుకులు దయాకర్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భాణాసంచా పేల్చి, స్వీట్లు పంచుకుని విజయోత్సవాలను నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ విశ్రాంతి ఉద్యోగుల భవనంలో భారీ అన్నదాన కార్యక్రమాన్ని చేశారు. ప్రమాణ స్వీకార సమయంలో పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కార్యాలయం వద్ద భారీగా బిజెపి నాయకులు, పార్టీ శ్రేణులు మధ్య నరేంద్ర మోడీ జై గుంటూరు జై నరేంద్ర మోడీ, జై బిజెపి అంటూ కేరింతలు నడుమ నిర్వహించిన సంబరాలు అంబరానంటాయి. ఎన్డీఏ కూటమి చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వ పాల సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పురుషోత్తం రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు గిరిధర్ రెడ్డి, కోటారెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాసులు, ఉపాధ్యక్షులు సురేష్, ఓబీసీ మోర్చా అధ్యక్షులు కటికాల సురేష్, రావుల శ్రీనివాసులు, యువమోర్చా నాయకులు మనోజ్, బిజెపి నాయకులు దాసరి వెంకటేశ్వర్లు, వినిష్ యాదవ్, చిట్టి, ప్రేమ్ సుందర్, శివ, జనసేన నాయకులు చంద్రనీల్, నయీం, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్రంలో రాజకీయ విద్వేషాలు లేని పాలన

**చిట్టమూరు మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో రాజకీయ విద్వేషాలు లేని పాలన ఉంటుందని ఆ పార్టీ చిట్టమూరు మండల అధ్యక్షులు గణపతి కిషోర్ నాయుడు తెలిపారు. రాష్ట్రంలో కూటమి, గూడూరులో పాశిం సునీల్ కుమార్ ఘన విజయం సాధించడంపై ఆదివారం పార్టీ చిట్టమూరు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. తెలుగుదేశం పార్టీకి, పాసిం సునీల్ కుమార్ విజయానికి అండగా నిలిచిన నాయకత్వానికి,ప్రజానీకానికి,ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు,అభినందనలు తెలిపారు. నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఎమ్మెల్యే డాక్టర్ పాశిం సునీల్ కుమార్ ఆధ్వర్యంలో కొండేపాటి గంగా ప్రసాద్ సూచనల మేరకు అభివృద్ధే అజెండాగా విద్వేషాలు లేని పాలన కొనసాగుతుందన్నారు. వైయస్సార్సీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో విసుగెత్తి,నారా చంద్రబాబు నాయుడు నాయకత్వాన్ని బలపరచి,గూడూరు ఎమ్మెల్యేగా పాశిం సునీల్ కుమార్ కు చిట్టమూరు మండలం నుండి మెజార్టీ కట్టబెట్టిన ప్రతి ఒక్కరికి రుణపడి ఉంటామన్నారు. మండలంలోని ప్రతి పంచాయతీలో నాయకులు మొక్కవోని ఆత్మవిశ్వాసం,క్రమశిక్షణతో క్యాడర్లో మనోధైర్యం నిలిపి, ఇంటింటికి వెళ్లి కష్టపడి పని చేయడంతోనే మెజారిటీ సాధించారన్న ఆయన వేరే పార్టీ నాయకుల అవసరం లేదని స్పష్టం చేశారు. తెలుగుదేశం కష్టకాలంలో పార్టీ కోసం పనిచేసిన ప్రతి నాయకుడుకు ప్రాధాన్యం ఉంటుందన్నారు. ఎన్నికలలో ఇచ్చిన హామీల్లో భాగంగా ఎల్లసిరి పంచాయతీ పరిధిలోని వడ్డీ కండ్రికల్లో మొట్టమొదటగా అభివృద్ధి పనులను ప్రారంభిస్తామన్నారు. అదేవిధంగా మండలంలోని గుణపాడు,మన్నెమాల తదితర పంచాయతీల పరిధిలో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఈనెల 12వ తేదీ నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం సందర్భంగా చిట్టమూరు పార్టీ కార్యాలయ ఆవరణంలో ప్రత్యక్ష ప్రసారం కోసం భారీ స్క్రీన్ ఏర్పాటు చేసి,అన్నదాన కార్యక్రమాలు, విజయోత్సవ ర్యాలీ, బాణాసంచా వేడుకలను నిర్వహించనున్నట్లు కూడా తెలిపిన ఆయన కార్యక్రమాలను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కామిరెడ్డి సునీల్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, గుండుబోయిన కస్తూరయ్య, నల్లారెడ్డి రాజేష్ రెడ్డి, బీసీ సెల్ మండల అధ్యక్షులు కాపులూరు చెంచురామయ్య ఆచారి, ఎస్సీ సెల్ అధ్యక్షులు కల్లూరు మణి, దొడ్డగ వెంకటరమణయ్య, గుంపర్ల శ్రీనివాసులు , అంకయ్య మండల నాయకులు పలువురు పాల్గొన్నారు.



## నందిమంగళం దళిత వాడకు అనారోగ్యం

**- కన్నెత్తి చూడని వైద్యాధికారులు**

**- కలుషినీరు తాగి బాలిక మృతి**

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** పుత్తూరు మున్సిపాలిటీ పరిధిలోని నందిమంగళ గ్రామంలో దళితవాడలో గత పది రోజులుగా తాగునీరు కలుషితం అవడంతో, ప్రజలు అనారోగ్యాలు గురి, వాంతులు విరేచనాలతో పుట్టూరు ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్నారు. ప్రభుత్వం మెరుగైన మెడికల్ క్యాంపులు నిర్వహించిన, ఆ గ్రామంలో వైద్యాధికారులు ప్రతి నిమిషం పర్యవేక్షించిన ఫలితం లేకపోయింది. భవ్య (11), చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం మృతి చెందింది. ఇంకా కొంతమంది తిరుపతి సంకల్ప హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నట్లు సమాచారం ఇకనైనా సంబంధిత అధికారులు తగు చర్య లు తీసుకుని ప్రజల ఆరోగ్యానికి కాపాడా లని గ్రామస్తులు కోరారు. డాక్టర్ ఆశ మాట్లా డగా వాటర్ పైపు కనె క్షన్ కూడా మున్సిపాలి టీ వారితో మాట్లాడి తీయించడం జరిగిందని, ఆ వాటర్ శాంపిల్స్ పంపించామని, రిజల్ట్ వచ్చాక ఇంకా మెరుగని చికిత్స అందిస్తామని తెలిపారు.



## వైభవంగా మూసిన అగ్నిగుండ ప్రవేశం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని కొల్లాగుంట పంచాయతీలో వెలసిన ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఆదివారం ఉదయం ఆలయంలో అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ వద్ద దుర్యోధన దుశ్యాసన వధ ఘట్టాన్ని నిర్వహించి, రాత్రి అగ్నిగుండ ప్రవేశం వైభవంగా నిర్వహించారు. మహిళలు ఆలయం వద్ద పొంగల్ బెట్టి నైవేద్యం సమర్పించారు. ఆలయం చుట్టూ విద్యుత్ దీపాలను ఏర్పాటు చేశారు. ఉభయ దాతలుగా పట్నం ప్రభాకర్ రెడ్డి, తులసీరామ్. నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు భక్తులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సునీల్ కుమార్



**గూడూరురూరల్ మేజర్‌న్యూస్:** పట్టణ పరిధిలోని హొసన్నా ప్రార్థన మందిరంలో ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ భావోద్వేగానికి లోనయ్యారు. గూడూరు ఎమ్మెల్యే సునీల్ కుమార్ తో పాటు ఆయన సతీమణి సంధ్యారాణి ప్రార్ధనా మందిరంలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రిస్టియన్‌లకు అభినందనలు తెలిపారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** మండలంలోని ఆర్‌కేవిబి పేట పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆర్కే విబిపేట నందు 25 సంవత్సరాల ముందు 10వ తరగతి పూర్తి చేసుకున్న పూర్వ విద్యార్థులు తన గురువులను ఘనంగా సన్మానించడం జరిగినది ఈ సందర్భంగా గురువులు సతీష్ బాబు , షఫీ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ ఈ సందర్భంగా విద్యార్థులందరూ వారి కుటుంబ సభ్యులతో కలిసి ఆటపాటలతో ఆనందంగా గడపడం జరిగినది ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు చలపతిరావు ,కోటి ,దినకర్, గంగాధరం ,విజయ్, యుగంధర్, జయప్రకాష్ ,శేఖర్ ,కోమల, మోహనాంబ ,ఉష, చంద్ర సుజాతలు పాల్గొన్నారు.

## జేఈఈ అడ్వాన్స్‌లో ఆల్ ఇండియా ర్యాంక్ ఎంజీఎంకే సాధ్యం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** 2024 లో జరిగిన జేఈఈ అడ్వాన్స్‌ఆల్ ఇండియా ర్యాంకు 12159 ఓబీసీ క్యాటగిరిలో 2789 ర్యాంకు సాధించిన ఎంజీఎం జూనియర్ కాలేజ్ విద్యార్థి ఎ.వినయ్ 2024 మార్చిలో జరిగిన ఇంటర్మీడియట్ బోర్డు ఎగ్జామ్ నందు కూడా 1000/978 మార్కులు సాధించారు. ఎంజిఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ పుష్ప గుచ్చంతో విద్యార్థిని, వారి తల్లిదండ్రులను అభినందించారు. ఎంజీఎం గ్రూప్ డైరెక్టర్ గుడ్లూరు మయూర్ మాట్లాడుతూ ఈ సంవత్సరం నుండి డిజిటల్ క్లాస్ రూంను పిల్లలకు అందుబాటులో తెచ్చామని భవిష్యత్తులో కూడా మంచి ర్యాంకులు సాధిస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఎంజీఎం జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ రత్నం, అధ్యాపకులు పాల్గొన్నారు.


ర్యాంకు సాధించిన విద్యార్థిని అభినందిస్తున్న ఎంజీఎం ఉపాధ్యాయులు

## రంగమ్మకు నివాళి



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** గంగాధర నెల్లూరు నియోజకవర్గ టిడిపి మహిళ ఉపాధ్యక్షురాలు చిట్టెమ్మ అత్త రంగమ్మ అనారోగ్యంతో ఆదివారం మృతి చెందింది. విషయం తెలుసుకున్న మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు లోకనాథ్ రెడ్డి క్లస్టర్ ఇంచార్జ్ మోహన్ మురళి, గంటవారిపల్లి సర్పంచ్ శ్రీనాథ్ రెడ్డి మండలంలోని చెన్నుగారిపల్లి గ్రామానికి చేరుకుని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టిడిపి మహిళా ఉపాధ్యక్షురాలు చిట్టెమ్మను ఓదార్చి ధైర్యం చెప్పారు.

## హమీద్ ఖాన్‌కు ఘన సన్మానం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** స్థానిక ముస్లిం మైనారిటీ అధ్యక్షులు హమీద్ ఖాన్ కుటుంబ సభ్యులు (హజ్ యాత్రకు) బయలుదేరుతున్న సందర్భంగా వారిని ముస్లిం నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో హిందువులు, ముస్లింలు పాల్గొన్నారు.



## శ్రీవారిని దర్శించుకున్న మాజీ ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం



**తిరుమల, మేజర్ న్యూస్:** తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాజీ ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. దర్శన అనంతరం మాజీ ఏపీ స్పీకర్ తమ్మినేని సీతారాం మీడియాతో మాట్లాడుతూ ప్రజా తీర్పు శిరసా వహించాల్సిందేనన్నారు. టీడీపీ మేనిఫెస్టోని నమ్మి ప్రజలు ఓట్లు వేసి అధికారం ఇచ్చారని తెలిపారు. 40% ఓట్లు వైసీపీ కైవసం చేసుకుందని తెలిపిన ఆయన ఇప్పటి నుంచి వడివడిగా అడుగులు వేస్తామన్నారు. అలాగే తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని తెలంగాణ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దర్శించుకున్నారు. ఆదివారం ఉదయం విఐపి విరామ సమయంలో కుటుంబ సభ్యులతో కలసి స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనానంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం అందించగా ఆలయ అధికారులు స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేసి పట్టు వస్త్రంతో సత్కరించారు. దర్శన అనంతరం తెలంగాణ ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మీడియాతో మాట్లాడుతూ అధికారం చేపట్టబోతున్న నారా చంద్రబాబు నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు. ఇరు తెలుగు రాష్ట్రాలు సఖ్యతగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలు సుఖఃసంతోషాలతో ఉండాలని ప్రార్థించానన్నారు.



## మద్యం మత్తులో యువకుడి హత్య



వెంకటగిరి మేజర్ న్యూస్ : మద్యం మత్తులో యువకుడిని హత్య చేసిన ఘటన స్థానికంగా పట్టణంలో కలకలం సృష్టించింది. వెంకటగిరి పట్టణంలోని బంగారుపేటకి చెందిన బొక్కిసం విజయ్ కుమార్ (35) ఆదివారం సాయంత్రం పాలకేంద్రం సెంటర్ లో ఉన్న పినాకిని బార్, రెస్టారెంట్లో మద్యం సేవిస్తున్న సమయంలో బార్ పక్కనే కూల్ డ్రింక్స్ షాప్ లో పని చేస్తున్న నరసింహులు అనే వ్యక్తితో మాట మాట పెరిగి వివాదానికి దిగారు. మద్యం మత్తులో వివాదం పెద్దది కావడంతో విజయ్ కుమార్ పై నరసింహులు తన వద్ద ఉన్న కత్తి తీసుకుని నరింహులు హత్య చేశాడు. పోస్ట్ మార్టం నిమిత్తం మృతదేహాన్ని వెంకటగిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనతో వెంకటగిరి ఉలిక్కి పడింది.

## ఎస్వీ వైద్యకళాశాలలో విజయవంతంగా నిరంతర వైద్య విద్య

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీవెంకటేశ్వర వైద్య కళాశాలలో పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థుల నిరంతర వైద్య విద్యను విజయవంతంగా ఆదివారం నిర్వహించారు. నేషనల్ మెడికల్ కమిషన్, రాష్ట్ర వైద్య విద్య సంచాలకుల ఆదేశాల మేరకు పోస్ట్ గ్రాడ్యుయేట్ వైద్య విద్యార్థులకు జోనల్ నిరంతర వైద్య విద్యను నిర్వహించినట్లు ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖర తెలిపారు. ఇందులో కుప్పం నుండి పిఈఎస్. వైద్య కళాశాల, కడప నుండి ఫాతిమా వైద్య కళాశాల, చిత్తూరు నుండి అపోలో వైద్య కళాశాల వైద్య విద్యార్థులు పాల్గొన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్.పి. ఏ. చంద్రశేఖరన్ మాట్లాడుతూ ప్రసూతి విభాగ పీజీ వైద్య విద్యార్థులుకు ఇలాంటి నిరంతర వైద్య విద్యలో గర్భం దాల్చిన స్త్రీలకు, ప్రసవించే సమయంలో కలుగుతున్న పలు ఇబ్బందులను, గురించి తెలుసుకొని వారికి మెరుగైన వైద్యం అందించే విషయంపై చర్చించారు. అందుకు కావలసిన నైపుణ్యాన్ని పలు వైద్య కళాశాల నుంచి వచ్చిన పీజీ వైద్య విద్యార్థులు, ప్రసూతి విభాగ వైద్యులు సూచనలు సందేహాలను నిర్వర్తించుకొని, పేద రోగులకు మెరుగైన వైద్యం అందించడానికి నిరంతర వైద్య విద్య ఎంతో దోహదపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రుయా ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ జి రవి ప్రభు, ప్రసూతి ఆసుపత్రి సూపరిటెండెంట్ డాక్టర్ పార్థసారథి రెడ్డి, ప్రసూతి విభాగాధిపతి డాక్టర్ ప్రమీలదేవి, ఎస్ వి వైద్య కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ (పరిపాలన), డా.వెంకటేశ్వర్లు, డా.సత్యనారాయణ మూర్తి అకాడమిక్ (పోస్ట్ గ్రాడ్యుయేట్స్) డా.సాయి వైద్యులు, వైద్య విద్యార్థులు పాల్గొన్నారు.



## నారా చంద్రబాబు నాయుడుతోనే రాష్ట్ర పురోభివృద్ధి : కోర హరి ప్రసాద్

**రామచంద్రపురం, మేజర్ న్యూస్:** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తోనే రాష్ట్రం పురోభివృద్ధి చెందగలదని చిత్తూరు పార్లమెంటరీ తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కోర హరిప్రసాద్ నాయుడు అన్నారు. ఆదివారం రాయల చెరువు కట్ట క్రింద వెలసియున్న భవాని శంకరాలయం నుంచి పరమాల మహాభారతం గుడి వరకు టిడిపి కార్యకర్తలు, నాయకులతో కలసి భారీ బైకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బీజేపీ, టిడిపి, జనసేన పార్టీల సమష్టి కృషితోనే కూటమి ఘనవిజయం సాధించిందన్నారు. చంద్రగిరి నియోజకవర్గంలో 30 సంవత్సరాల చరిత్రని ఎమ్మెల్యే పులివర్తి నాని తిరగ రాశారన్నరు. చంద్రగిరి నియోజకవర్గ ప్రజలు ఆదర అభిమానాలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తిరుమలరెడ్డి, నాయకులు సురేంద్ర నాయుడు, తులసి బాబు నాయుడు, ధనుంజయ నాయుడు , శేఖర్, చంద్రమౌళి, శీను, చంద్రమౌళి నాయుడు తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఎస్టీయూ 78వ ఆవిర్భావ వేడుకలు

**కార్వేటినగరం, మేజర్ న్యూస్:** కార్వేటినగరం ఎంపీపీ ఎస్ నందు ఎస్టీయూ 78వ ఆవిర్భావ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎస్‌టియు రాష్ట్ర నాయకులు హేమచంద్రారెడ్డి మాట్లాడుతూ, స్వాతంత్రానికి పూర్వమే నిజాం ప్రభుత్వ కాలంలో ఏర్పడిన ఎస్టీయూ సంఘం ఉద్యమాలే ఊపిరిగా, ఉపాధ్యాయుల సంక్షేమమే ధ్యేయంగా, న్యాయబద్ధమైన సమస్యలపై పోరాటాలలో మొనగాడి సంఘంగా వెలుగొందుతూ 78వ వసంతోత్సవాన్ని జరుపుకుంటున్న సందర్భంగా ఎస్టీయూ వ్యవస్థాపకులు వీణ విజయరామరాజు, ముగ్ధం మొహిద్దిన్ సేవలు మరువలేనివని తెలియజేశారు. ఎస్టీయూ రాష్ట్ర మైనారిటీ సెల్ నాయకులు డంకా హమీద్ భాషా మాట్లాడుతూ నూతన ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలుపుతూ ఉపాధ్యాయులను బోధనకే పరిమితం చేయాలని తెలియజేశారు. జిల్లా ఆర్థిక కార్యదర్శి యువరాజ్ మాట్లాడుతూ నూతనంగా ఏర్పడిన ప్రభుత్వం 117, 128 జీవోలను రద్దు చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సర్దార్, ఆటుకారు చంద్రశేఖర్, నాగేంద్ర రాజు మండల అధ్యక్షులు దేవయ్య, నాయకులు శివాజీ, యుగంధర్ పయని, రఘురామకృష్ణ మరాజు, లక్ష్మీపతి, వాసు తదితరులు పాల్గొన్నారు.




## భాజపా నేతల సంబరాలు

**చిట్టమూరు మేజర్‌న్యూస్:** భారతదేశ ప్రధానమంత్రిగా మూడోసారి నరేంద్ర మోడీ ప్రమాణ స్వీకారోత్సవం సందర్భంగా చిట్టమూరు మండలంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు దువ్వూరు శరత్ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఆదివారం కొత్తగుంట సెంటర్లో భాజపా జెండాను ఆవిష్కరించి, కేకును కట్ చేసి పంచిపెట్టారు. సంబరాలలో కూటమి నేతలు పాల్గొని మోడీ, కూటమి నాయకత్వం వర్ధిల్లాలంటూ నినదించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు వంకా రమణయ్య, ఎల్లసిరి వెంకటేశ్వర్లు గౌడ్, వెంకటసుబ్బా రెడ్డి, గోపాల్ రెడ్డి, మేనకూరు రామయ్య, రమణయ్య, మణి, తెలుగుదేశం, భాజపా, జనసేన నాయకులు పాల్గొన్నారు.



## వ్యక్తి అదృశ్యం..!



**కుప్పం, మేజర్ న్యూస్:** మండలంలోని వసనాడు పంచాయతీ, బిరుదున పల్లి గ్రామానికి చెందిన ప్రకాష్ ఈనెల 1వ తేదీ నుండి కనిపించడం లేదని కుటుంబ సభ్యులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఒకటవ తేదీ నుండి ప్రకాష్ కనబడకపోవడంతో చుట్టుపక్కల గ్రామాలు బంధువుల ఇళ్లలో వెతికిన ప్రయోజనం లేకపోయిందని ఆయన సోదరుడు రామచంద్రన్ కుప్పం పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రకాష్ ఆచూకీ తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## తెలుగు తమ్ముళ్ల సంబరాలు

**కుప్పం, మేజర్ న్యూస్:** తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కుప్పంలో విజయం సాధించడం, రాష్ట్రంలో భారీ మెజార్టీతో టీడీపీ కూటమికి అసెంబ్లీ సీట్లు, పార్లమెంటు సీట్లు రావడంతో కుప్పం నియోజకవర్గంలో గ్రామ గ్రామన తెలుగు తమ్ముళ్లు సంబరాలు చేసుకొన్నారు. ఆదివారం రామకుప్పం మండలం బల్ల గ్రామంలో టిడిపి శ్రేణులు టపాసులు కాల్చి పెద్ద ఎత్తున సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి కుప్పం నియోజకవర్గ మైనార్టీ అధ్యక్షులు జాకీర్, ఫైరోజ్ కు గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. రాష్ట్ర ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తున్న నారా చంద్రబాబునాయుడుకి జై అంటూ ఈ సందర్భంగా నినాదాలు చేశారు.



# సమాచార చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన అవసరం

**ఫోరం ఫర్ ఆర్‌టీఐ జాతీయ కార్యదర్శి అజయ్ ప్రసన్నకుమార్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళ రెడ్డి పిలుపు**

**తిరుపతిలో ఫోరం ఫర్ ఆర్టీఐ జోనల్ కార్యాలయం ప్రారంభం**



**తిరుపతి మున్సిపాలిటీ, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలోని యువతీ యువకులకు వయోవృద్ధులకు మహిళలకు పురుషులకు అన్ని రాజకీయ పార్టీలకు బాధితులకు ప్రతి ఒక్కరికి సమాచార హక్కు చట్టంపై అవగాహన ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఫోరం ఫర్ ఆర్టీఐ జాతీయ కార్యదర్శి అజయ్ ప్రసన్నకుమార్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళా రెడ్డి పిలుపునిచ్చారు. తిరుపతిలో ఆదివారం ఫోరమ్ ఫర్ ఆర్టీఐ జోనల్ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి అజయ్ ప్రసన్నకుమార్ నడిమింటి చంద్ర కళా రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించారు. అజయ్ ప్రసన్నకుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో చాలామందికి సమాచార హక్కు చట్టం అంటే తెలియదు అన్నారు. సమాచార హక్కు చట్టంపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని ఉద్దేశంతో దేశవ్యాప్తంగా ఫోరం ఫర్ ఆర్టీఐ జోనల్ కార్యాలయాలు ప్రారంభించడం జరుగుతుందని అన్నారు. దీనిలో భాగంగానే ఆదివారం తిరుపతిలో ఫోరమ్ ఆర్టీఐ జోనల్ కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగిందన్నారు. అనంతరం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నడిమింటి చంద్రకళా రెడ్డి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టాన్ని గురించి ప్రతి ఒక్కరూ తెలుసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. సమాచార హక్కు చట్టంపై అసోసియేషన్ తరపున ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యక్షంగా పరోక్షంగా సభలు సమావేశాలు ఏర్పాటు బాధితులకు సమాచార హక్కు చట్టంపై అవగాహన కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. కొంతమంది బాధితులు ప్రభుత్వ రంగాల నుంచి సమాచారాన్ని సేకరించడంలో నానా ఇబ్బందులు పడుతున్నారని, అసోసియేషన్ తరపున ఇలాంటి జోనల్ కార్యాలయాలను ప్రారంభించడం ద్వారా బాధితులకు సమాచార హక్కుచట్టాన్ని గురించి తెలియజేయడంతో పాటు వారి సమస్యలను అసోసియేషన్ ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామన్నారు. అంతే కాకుండా సమాచార హక్కు చట్టానికి సంబంధించి బాధితుల సమస్యలను రాష్ట్ర సమాచార కమిషనర్ దృష్టికి కూడా తీసుకెళ్లి పరిష్కారమయ్యే విధంగా చూస్తామని తెలియజేశారు. బాధితులు సరైన పద్ధతిలో ఫిర్యాదులు చేయక పోవడంతో వారికి రావాల్సిన సమాచారం రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తద్వారా సంవత్సరాల తరబడి ఆ సమాచారం కోసం వేచి ఉండి చివరికి వారి కుటుంబ పరిస్థితి దయనీయంగా మారుతున్నాయని బాధపడ్డారు. ఈ కార్యక్రమంలో ఫోరం ఫర్ ఆర్టిఐ తిరుపతి జిల్లా అధ్యక్షులు ప్రశాంత్ జిల్లా సెక్రెటరీ ప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ జిల్లా మహిళా అధ్యక్షురాలు నిర్మలాదేవి తిరుపతి సిటీ సెక్రెటరీ మలిరెడ్డి తిరుపతి అధ్యక్షులు ఆవుల సుబ్బు తిరుపతి మహిళా అధ్యక్షురాలు పుష్పలత తిరుపతి సిటీ మహిళా ఉపాధ్యక్షురాలు లక్ష్మి తిరుపతి సిటీ మహిళా విభాగం లీల జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు గుణ జిల్లా అధికార ప్రతినిధి చంద్రశేఖర్ జిల్లా జాయింట్ సెక్రెటరీ వెంకటేష్ కిరణ్ ఆంజనేయులు శివ శశికళ, ఫోరం ఆర్టిఐ ప్రతినిధి బృందం సభ్యులు బాధితులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పులివర్తి నానికి శుభాకాంక్షలు

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో భారీ మెజారిటీతో విజయం సాధించిన పులివర్తి నానికి తిరుపతి టౌన్ బ్యాంకు మాజీ డైరెక్టర్లు బాలసుబ్రమణ్యం రెడ్డి, ముని రామయ్య శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆదివారం నాని నివాసంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందించి మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్నబ్బా, మళ్ళి, చెందు, ఈశ్వరచారి పులివర్తి నానిని కలిసిన వారిలో ఉన్నారు.



# ఎమ్మెల్యే ఆదిమూలంకు ఉపాధ్యాయుల ఆత్మీయ సన్మానం

**వరదయ్యపాలెం, మేజర్‌న్యూస్:** రెండోదఫా కూటమి తరపున విజయం సాధించిన ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం వరదయ్యపాలెంలో ఆదివారం పర్యటనలో భాగంగా వరదయ్యపాలెం మండల ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. రెండోసారి విజయం సాధించి ప్రజాసేవలో అంకితం కావడం అభినందనీయం అనీ ఉపాధ్యాయులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. కొనేటి ఆదిమూలం మాట్లడుతూ కూటమిని విజయ పథం దిశగా చేర్చి విజయానికి కృషి చేసిన ఉపాధ్యాయులకు ఉద్యోగస్తులు అందరికి దన్యవాదాలు తెలియజేసారు. ఉపాధ్యాయులు కులశేఖర్, నాదెళ్ల మురళీ, పోలూరు జగన్నాథం పూడి శ్రీనివాసులు యాదవ్, శశికుమార్ హరినాథ్, రాము, రవి, రాజయ్య చెంగయ్య, పురుషోత్తం గంగాధర్, రుషేంద్ర, సురేష్ భగవాన్ పరంధామయ్య పాల్గొన్నారు.



# శ్రీకాళహస్తి నవరత్నాలు నిలయంపై దాడి

**శిలాఫలకాలు, జగన్మోహన్ రెడ్డి, వైయస్సార్ చిత్రపటాల ధ్వంసం**



**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్ ప్రాంతంలో పురపాలక సంఘం స్థలంలో నిర్మించిన నవరత్న నిలయంపై దుండగులు దాడి చేశారు. శిలాఫలకాలు. వైయస్సార్ జగన్ మోహన్ రెడ్డి చిత్రపటాలను ధ్వంసం చేశారు. నవరత్నాల నిలయం ముందు నిర్మించిన రైతు గ్రామీణ మహిళ విగ్రహాలను ధ్వంసం చేశారు. 40 మంది దుండగులు రాజీవ్ నగర్‌లో శనివారం అర్ధ రాత్రి 12 గంటలకు హల్చల్ రోడ్డు పక్కన నిర్మించిన కట్టడాలలో కర్రలతో దాడి. మీటర్లు పగలగొట్టి బోర్లలో పైపులు బయటకు లాగి మోటరు ఎత్తుకెళ్లారు. జగనన్న కాలనీ ముందు ఏర్పాటు చేసిన ఆర్చి పై ఉన్న బొమ్మల పై రాళ్లతో దాడి దాడి చేసి పగలగొట్టారు. రాజీవ్ నగర్ ప్రాంతంలో వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న కాలనీ పేరుతో 2000 ఇంటి స్థలాలను ఇవ్వడం జరిగింది. దాని ముందు భాగంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి సొంత నిధులతో సెల్ఫీ పాయింటు, నవరత్న నిలయం నిర్మించాడు. మూడు సంవత్సరాల ముందు మంత్రులు, ఎమ్మెల్యేలు అందరూ కూడా వచ్చి నవరత్న నిలయాన్ని అప్పట్లో ప్రారంభించారు. ఇక్కడ ఏర్పాటు చేసిన నవరత్నాల పిల్లర్లు, అమరావతి రాష్ట్ర శాసనసభ ముందు నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ప్రారంభించిన రైతు ఎడ్లబండి ప్రతిమను పోలిన బొమ్మలు. సెల్ఫీ పాయింట్‌గా ఏర్పాటు చేశారు. వీటిని గత అర్ధరాత్రి దుండగులు ధ్వంసం చేశారు. ఉదయం హుటాహుటిన పురపాలక సిబ్బంది అక్కడికి చేరుకుని శిలాఫలకాల, విగ్రహాల వ్యర్థాలను అక్కడ నుంచి తొలగించారు.

అంతేకాకుండా ఆలయంలో జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ నవరత్నాలు చిత్రపటాలను తొలగించారు. దీనిపై పురపాలక సంఘం వారు ఫిర్యాదు చేయక పోవడం వల్ల కేసు నమోదు చేయలేదని సిఐ రారాజు తెలిపారు. ఫిర్యాదిస్తే కారణమైన వారిపై తప్పక చర్యలు తీసుకుంటామన్నారు. రాజీవ్ నగర్ లో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఈ ప్రాంతంలో పోలీసులు పహారా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు.

# అంగరంగ వైభవంగా ద్రౌపతి కల్యాణ మహోత్సవం

**ఎస్ఆర్.పురం, మేజర్‌న్యూస్:** ఎస్ఆర్ పురం మండలం ఎస్ఆర్ పురం మహాభారతం లో ద్రౌపతి సమేత ధర్మరాజుల ఆలయంలో ఆదివారం అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాల నడుమ ద్రౌపతి కళ్యాణ మహోత్సవాన్ని నిర్వహించారు. ద్రౌపతి కళ్యాణ మహోత్సవానికి ఉభయదారులుగా గీతా సుబ్రమణ్యం నాయుడు వ్యవహరించారు. ఆలయ పూజారులు ద్రౌపతి సమేత ధర్మరాజు స్వామివారిని సుప్రభాత సేవతో మేలుకొలుపు సుగంధ ద్రవ్యాల తో అభిషేకం నిర్వహించి వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ఈ ద్రౌపతి కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించడానికి చుట్టుపక్కల గ్రామస్తులు భారీ ఎత్తున పాల్గొని అమ్మవారి ఆశీస్సులను అందుకున్నారు. అనంతరం మధ్యాహ్నం ఆలయం ఆవరణంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త వేణు నాయుడు, నారాయణ స్వామి నాయుడు, రాజశేఖర్ నాయుడు, సుదర్శన్ నాయుడు, మాధవ నాయుడు, బ్రాహ్మణ నాయుడు, కేశవనాయుడు, భక్తులు పాల్గొన్నారు.



జనం కోసమే సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు

నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం. మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232

ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116